ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి 9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -69 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 28 జూన్ 2026


# రైతులు త్యాగం మరువలేనిది



## వెలిగొండ నిర్వాసిత రైతులతో సిఎం చంద్రబాబు భేటీ

- నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ
- భూములు ఇచ్చిన రైతులు త్యాగం మరువలేనిది
- తొలివిడతలో నిర్వాసితులకు 300 కోట్ల పరిహారం
- కృష్ణాజలాలు వస్తాయని ఎవ్వరూ ఊహించలేదు
- గత ప్రభుత్వ పూర్తిచేయకుండానే ప్రారంభోత్సవం
- వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు



**మార్కాపురం,జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)** నాలుగు జిల్లాల తలరాతలు మార్చే ప్రాజెక్టు వెలిగొండ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు వృథా కావని చంద్రబాబు అన్నారు. మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించిన అనంతరం నిర్వాసితులు, లబ్ధిదారులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శనివారం దోర్నాల మండలం గంటావానిపల్లిలో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులు, రైతులతో సీఎం సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. నీళ్లు లేక చాలా మంది ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారని.. కృష్ణా నదీ జలాలు ఈ ప్రాంతానికి వస్తాయని ఎవరూ ఆలోచన చేసి ఉండరని తెలిపారు. రాయలసీమ, మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావాలని ఎన్టీఆర్ ఆలోచన చేశారని గుర్తుచేశారు.1996 మార్చి 26న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించామని.. రూ.900 కోట్లు పునరావాసం కోసం కేటాయించామని అన్నారు. రూ.300 కోట్లు మొదటి విడతలో నిర్వాసితులకు ఇస్తున్నామని చెప్పారు. ఏపీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని సీఎం అన్నారు.

# సీషెల్స్‌కు మోడీ

## ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

- అత్యంత వృద్ధ తాబేలుతో ప్రధాని మోదీ భేటీ
- 194 ఏళ్ల ‘జొనాథన్‘ నివసిస్తున్న బొటానికల్ గార్డెన్స్‌కు సందర్శన
- పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా మొక్కను నాటిన ప్రధాని
- భారత్-సెషెల్స్ దౌత్య సంబంధాలకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన





**న్యూఢిల్లీ,జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సెషెల్స్ పర్యటనలో ఒక ప్రత్యేక అతిథిని కలిశారు. ప్రపంచంలోనే అత్యంత పెద్ద వయసు భూచర జీవిగా గిన్నిస్ రికార్డుల్లోకెక్కిన ‘జోనాథన్‘ అనే తాబేలుతో ఆయన భేటీ అయ్యారు. సెషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మోదీ, ఈ సందర్భంగా అక్కడి జాతీయ బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించి ఈ అరుదైన జీవిని చూశారు.సుమారు 194 ఏళ్ల వయసున్న జోనాథన్, 1832లో జన్మించినట్లు అంచనా**మిగతా 2లో...**

# స్మార్ట్ కిచెన్స్ పేరుతో రోడ్డున పడేసే కుట్ర

- 85 వేల అక్కచెల్లెమ్మల జీవితాలతో చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారు: జగన్
- మధ్యాహ్న భోజనం వండుతున్న వారి జీవితాలతో చంద్రబాబు ఆడుకుంటున్నారన్న జగన్
- వారికి బకాయి పెట్టిన జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్



2లో.

# సంక్షేమంతో పాటు... అభివృద్ధి ముఖ్యమే

## జనసేన నిర్మాణ సారధుల కార్యాచరణ సమావేశంలో పవన్

- కేవలం సంక్షేమంతో అభివృద్ధిని సాధించలేం
- రోడ్లు, ఆస్పత్రులు, స్కూళ్లను అభివృద్ధి చేయాలి
- కులాల పేరుతో హాస్టళ్ల ఏర్పాటు సరికాదు
- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇదే చేస్తున్నాం
- కేవలం బటన్ నొక్కితే వైకాపా గతేమయ్యిందో చూశాం
- అభివృద్ధిపై గ్రామస్థాయిలో జనసేన ఆధ్వర్యంలో చర్చ సాగాలి
- వైకాపా కులరాజకీయాలతో భ్రష్టు పట్టించే యత్నం
- 11 సీట్లు వచ్చినా తిట్ల దండకం ఆపని వైకాపా నేతలు

**అమరావతి,జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)** ఒక్క సంక్షేమ పథకాలే కాదు..అభివృద్ధి కూడా ముఖ్యమన్నది జనసేన విదానమని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల విషయంలో జనసేన పార్టీకి ఎలాంటి వ్యతిరేకత లేదని**మిగతా 2లో...**




# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

- గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన కేంద్రమంత్రి : అమిత్ షా
- రాబోయే రెండేళ్లలో దేశంలోని 500కు పైగా నగరాలకు సేవలు విస్తరించనున్నట్లు ప్రకటన




**న్యూఢిల్లీ,జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)** రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో ‘భారత్ ట్యాక్సీ‘ దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ **మిగతా 2లో...**

# హైదరాబాద్‌లో ‘డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ’

- హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఓ ప్రధాన రోడ్డుకు ట్రంప్ పేరు
- పదవిలో ఉన్న అమెరికా అధ్యక్షుడికి ఈ తరహా గౌరవం చరిత్రలో ఇదే తొలిసారన్న ట్రంప్
- అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధికారికంగా బోర్డు ఆవిష్కరణ
- అమెరికన్ దిగ్గజ సంస్థల కార్యాలయాలకు సమీపంలోనే ఈ కొత్త అవెన్యూ
- ఇరు దేశాల బంధానికి ప్రతీకగా రోడ్డు పేరు మార్చామన్న డిప్యూటీ సీఎం భట్టి




2లో.



# ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు ?

- ఆ చీకటి ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పండి
- తెలంగాణ హక్కలుకు భంగం వాటిల్లేలా రేవంత్ నిర్ణయాలు
- మరోమారు విమర్శలు గుప్పించిన హరీష్ రావు

**హైదరాబాద్,జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)** :ఇటీవల కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలు ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు రాష్ట్రాల సీఎంలు, నీటి పారుదల శాఖ **మిగతా 2లో...**

# అమరావతిలో వైసీపీ నేతలపై కోడిగుడ్లతో దాడి



- అమరావతికి వైకాపా నేతల రాకతో ఉద్రిక్తత
- వారి పర్యటనను అడ్డుకుని తిప్పిపంపిన రైతులు
- అమరావతిలో పర్యటించే అధికారం లేదని ఉద్ఘాటన
- అప్పుడేమో మూడు రాజధానులు..ఇప్పుడేమో మావిగన్
- వైకాపా నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- పరస్పర దాడులతో పోలీసుల రంగప్రవేశం

**అమరావతి,జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)** అమరావతి ప్రాంతంలో వైసీపీ నేతల పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం పెనుమాక సందర్శనకు వచ్చిన వైసీపీ నేతల బృందాన్ని ఉండవల్లి వద్ద రాజధాని రైతులు అడ్డుకున్నారు. వాహనాలు ముందుకు**మిగతా 2లో...**

# సంక్షేమంతో పాటు...అభివృద్ధి ముఖ్యమే

**మొదటిపేజీ తరువాయి**

అన్నారు. నిజంగా నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం, ఉచిత పథకాలు అవసరమేనని ఆయన పేర్కొన్నారు. అయితే సంక్షేమం పేరుతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపడం సాధ్యం కాదని, ప్రజలు అభివృద్ధిని కూడా కోరుకుంటారని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్ల అభివృద్ధి కూడా చాలా ముఖ్యమని అన్నారు. దీనిపై గ్రామస్థాయిలోనే చర్చ సాగాలని పార్టీ నేతలకు పవన్ సూచించారు. కేవలం బటన్ నొక్కి నగదు బదిలీలు చేస్తే ప్రజలు ఎప్పటికీ ఓట్లు వేస్తారనే భావన సరికాదని అన్నారు... అలాంటి రాజకీయాలకు నిలువెత్తు ఉదాహరణ గత ప్రభుత్వం అని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా సమానంగా ఉండాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల నిర్మాణం వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పవన్ విమర్శించారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంతసేపు బటన్ నొక్కి డబ్బులు పంపించామని చెప్పడం కంటే, ప్రజలు ప్రయాణించే రోడ్లు ఎవరు వేశారు? దశాబ్దాలుగా నిర్మించని రహదారులు ఇప్పుడు ఎలా నిర్మితమయ్యాయి? అనే విషయాలను కూడా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.. ప్రజలకు సంక్షేమం ఎంత అవసరమో, నాణ్యమైన రహదారులు, ఆసుపత్రులు, ఇతర మౌలిక వసతులు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు తమ బాధ్యతగా అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతే,




ఎన్ని ఉచిత పథకాలు అమలు చేసినా ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందరని పేర్కొన్నారు. వైకాపా నేతలు ఎప్పుడూ విధానాలపై మాట్లాడరని.. తిట్ల దండకం అందుకుంటారని జనసేన అధినేత, అన్నారు. గతంలో కాకినాడకు చెందిన వైకాపా నేత ఎంత దారుణంగా దూషించారో అంతా చూశారన్నారు. 11 సీట్లు వచ్చిన తర్వాత కూడా వైకాపా నేతలు ఏమాత్రం తగ్గకుండా మాట్లాడుతున్నారని అన్నారు. జనసేన నేత పంతం నానాజీ మాట్లాడిన మాటలు తాను విన్నానన్న పవన్.. అలాంటి వాటిని ప్రోత్సహించ నని చెప్పారు. కుల రాజకీయాలను ఎప్పటికీ ప్రోత్సహించనని, దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల పేరిట వేర్వేరు హాస్టళ్లు ఉండకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. పిల్లలందరికీ ఒకటే హాస్టల్ ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కులాలతో రాజకీయాలు చేయను, చేయబోనని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన వారి వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తా. సమాచారాన్ని పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారు.. అది సరికాదు. ఎన్ని ఏళ్లుగా కష్టపడుతున్నారనే దాన్ని బేరీజు వేసుకున్నాం. కమిటలో ఉన్న వారికి విధివిధానాలు అందిస్తాం. సేకరించిన సమాచారాన్ని నా దృష్టికి తేవాలి. ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న వారిని గుర్తించాలని పవన్ సూచించారు. గాదె సాయికృష్ణ వివాదంపై పవన్ కల్యాణ్ స్పందించారు. కృష్ణలంకలో ఒక గొడవ జరిగితే క్రిమినల్‌కు కులాన్ని ఎలా అంటగడుతున్నారని ప్రశ్నించారు. తప్పు ఎవరు చేసినా.. ఏ కులం వారు చేసినా.. తప్పే కదా అని నిలదీశారు. కాపు అయితే ఒప్పు.. ఇంకొకరు అయితే తప్పు అవుతుందా అని ప్రశ్నించారు. తనకు పేపర్లు, ఛానళ్లు లేవని.. జనసైనికులే తన మీడియా అని వ్యాఖ్యానించారు. ఇలాంటి అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాలను సమానంగా చూడటమే సామాజిక న్యాయమని తెలిపారు. కుల రాజకీయం పొలిటికల్ విక్టరీ అవుతుందేమో గానీ.. సామాజిక విక్టరీ కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అధికారం ఎప్పుడూ జగన్ అండ్ కో చేతిలోనే ఉండాలా అని ప్రశ్నించారు. వైసీపీ వాళ్లను చూడాలి.. ప్రతి అంశంలోనూ కులాన్ని, మతాన్ని కూడా వాడతారని ఎద్దేవా చేశారు. వైసీపీలో పనిచేసిన నాయకులు మన వేదిక మీద ఉన్నారని ప్రస్తావించారు. వీరు దిగజారి మాట్లాడిన దాఖలాలు ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. వైసీపీలో ఇతర నేతలు నోరు తెరిస్తే అసభ్య వ్యాఖ్యలే చేస్తారని.. వ్యక్తిత్వ హననాలు చేస్తారని చెప్పుకొచ్చారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ మనిషి.. ఆయన విలువలతో మాట్లాడారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 18వేల మంది సాధక్‌లను కలవాలనేది తన భావన అని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. ప్రతి ఊరిలో బాధ్యతలు అప్పగించిన నాయకుడు.. అక్కడ 2వేల మంది ప్రజలకు తెలిసి ఉండాలని తెలిపారు. ఎమ్మెల్సీ నాగబాబును అరకుకు పంపించామని.. ఆయన జనాలతో మాట్లాడతారని.. ప్రకృతిని సంరక్షిస్తారని అన్నారు. పల్నాడుకు బాలినేని శ్రీనివాసరెడ్డి కరెక్టు అని భావించి.. ఆ బాధ్యత అప్పగించామని చెప్పారు.

# అమరావతిలో వైసీపీ నేతలపై కోడిగుడ్లతో దాడి

**మొదటిపేజీ తరువాయి**

వెళ్లకుండా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'రాజధాని ద్రోహి జగన్, గో బ్యాక్' అంటూ రైతులు నినాదాలు చేశారు. వైసీపీ నేతలు ఏ మొహం పెట్టుకుని రాజధానికి వస్తారని ప్రశ్నించారు. మావిగన్ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి వైసీపీ నేతల పర్యటనకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. వైకాపా నేతలు గో బ్యాక్ అంటూ పెనుమాక, కృష్ణాయపాలెంలో రైతులు ర్యాలీ నిర్వహించారు. రాజధానిగా అమరావతిని అంగీకరించాకే పర్యటించాలని డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో రైతుల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైకాపా ప్రయత్నిస్తోందని ఆ ప్రాంత వాసులు ఆరోపించారు. ఇందులో భాగంగానే గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయకులతో ఆ పార్టీ.. రాజధాని పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసిందని విమర్శించారు. ఈ కమిటీ శనివారం రాజధాని ప్రాంతంలోని పెనుమాక పర్యటనకు రావడంతో రైతులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో ఉండవల్లి, పెనుమాక ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వైకాపా నేతలు ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి వద్దకు రాగానే రైతులంతా వెళ్లి అడ్డుగా నిల్చున్నారు. పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్ తదితరులపై రైతుల తిరుగుబడ్డారు. మూడు రాజధానుల పేరుతో ఐదేళ్ల పాటు కాలయాపన చేసి, అమరావతిని విధ్వంసం చేసిన వైకాపా నేతలకు రాజధాని గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు .. అధికారం పోయాక మావిగన్ అని గందరగోళం చేసే చర్యలు మానుకోవాలని హితవు పలికారు. రాజధానిగా అమరావతిని అంగీకరించిన తర్వాత మాత్రమే ఇక్కడ అడుగు పెట్టాలని స్పష్టం చేశారు. రైతులను తోసుకుంటూ వైకాపా నేతలు ముందుకువెళ్లేందుకు ప్రయత్నించగా.. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఓ దశలో రాళ్లు విసురుకున్నారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దారు. రైతులను, వైకాపా నేతలను చెరో వైపునకు పంపించారు. రైతులు వైకాపా నేతల వెంటపడటంతో పోలీసులు వారిని నిలువరించారు. వైకాపా నేతలు వెళ్లిపోవాలని.. లేకపోతే ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని చెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. రాళ్ల దాడిలో ఓ కానిస్టేబుల్ గాయాలైనట్లు సమాచారం. అమరావతిని రాజధానిగా అంగీకరించిన తర్వాతే పర్యటించాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. రైతులను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాజధాని రైతులు, వైసీపీ శ్రేణుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం ఇరువర్గాల మధ్య రాళ్ల దాడులు జరిగాయి. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ గాయపడగా, ఆయనను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పోలీసులు భారీగా మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ సందర్భంగా రాజధాని రైతులు మాట్లాడారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమపై వైసీపీ శ్రేణులే కోడిగుడ్లతో దాడి చేశాయని ఆరోపించారు. అలాగే వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉండవల్లి సెంటర్‌తో పాటు పెనుమాక, కృష్ణాయపాలెం ప్రాంతాల్లో కూడా రైతులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. అమరావతి రాజధాని అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని రైతన్నలు స్పష్టం చేశారు. మరోవైపు, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నప్పటికీ, అమరావతి ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది

# రైతులు త్యాగం మరువలేనిది

**మొదటిపేజీ తరువాయి**

వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. సుంకేశుల గ్యాప్ పనులను 1998లోనే ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కూడా మాలాగే చేసుంటే పరిస్థితి మరోలా ఉండేది. మార్కాపురం జిల్లాలో పండ్ల తోటలు బాగా రావాలన్నారు. భూములు ఇచ్చిన రైతుల త్యాగం గొప్పది. మీరు ఇచ్చిన భూముల వల్ల నాలుగైదు జిల్లాలు బాగుపడతాయి. వెలిగొండ నీళ్లు వచ్చాక చుట్టుపక్కల భూముల విలువ పెరుగుతుంది. మాది ప్రజా ప్రభుత్వం.. అందరికీ లబ్ధి చేకూరుస్తాం. కరవు జిల్లా పరిస్థితులు తెలిసిన కలెక్టర్‌ను నియమించామని సీఎం తెలిపారు. మోసాలు చేయడంలో గొడ్డలి పార్టీ నేతలు దిట్ట. వైకాపా నేతలు కళ్లు ఆర్పకుండానే అబద్ధాలు చెబుతున్నారు. ఆ పార్టీ నేతలు ఇప్పుడు వితండవాదం చేస్తున్నారు. వెలిగొండ పేరుతో వైకాపా ప్రభుత్వం అనేక మోసాలు చేసింది. టన్నెల్-2లో బోరు ఇరుక్కు పోయినా ప్రాజెక్టును ప్రారంభించేశారని మండిపడ్డారు. నక్సలిజంపై పోరాటం చేశానని.. క్లైమోర్ బాంబులు పెడితే వేంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. గత పాలకులు రూ.10 లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారని విమర్శించారు. 3,351 వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు రూ.300 కోట్లు జమ చేశామన్నారు. నిర్వాసితుల త్యాగం వృథా కాదని.. అందరికంటే మెరుగైన జీవితం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుపై ఈ టర్మ్‌లో రూ.3,900 కోట్ల వ్యయం అవుతోందన్నారు. 2027 నాటికి మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఫేజ్-1, ఫేజ్-2 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇడుపూరు, గోగులదిన్నే, తోకపల్లి తదితర పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేశామన్నారు. మార్కాపురానికి ప్రత్యేక జిల్లా ఇచ్చామని.. కలెక్టరేట్ కూడా పునరావాస కాలనీ పక్కనే వస్తుందని తెలిపారు. పునరావాస కాలనీ భవిష్యత్తులో ఆదర్శ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతుందని అన్నారు. 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు.. 23 లక్షల మందికి

తాగునీరు అందేలా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని సీఎం తెలిపారు. 43.5 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. సుంకేసుల, గొట్టిపడియ డ్యామ్‌లకు రూ.120 కోట్ల పరిపాలనా అనుమతి ఇచ్చామని.. రూ.98 కోట్లతో సుంకేసుల పనులను ప్రారంభించినట్లు చెప్పారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ఆలస్యమైందని విమర్శించారు. పదేళ్ల ముందే ప్రాజెక్టు పూర్తయి ఉంటే రైతుల జీవితాలు మారిపోయేవన్నారు. గొడ్డలి పార్టీ మోసాలు డిజిటల్ మోసాలుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు డ్రామాలు, మోసాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. డిజిటల్ అరెస్ట్ మోసాల తరహాలో వైసీపీ మోసాలు అంటూ దుయ్యబట్టారు. 2024లో కేటాయించిన నిధులను గత ప్రభుత్వం సరిగా వినియోగించలేదన్నారు. టన్నెల్-2లో యంత్రం చిక్కుకుపోయినా తొలగించకుండా ప్రారంభోత్సవం చేశారని విమర్శించారు. నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన రైతులకు నష్టం జరగనివ్వమని.. బాధిత రైతులందరికీ న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో నాలుగు జిల్లాల అభివృద్ధి, భూముల విలువ పెరుగుతుందని చెప్పారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామన్నారు. వెలిగొండ పెండింగ్ బిల్లులన్నీ చెల్లించామని తెలిపారు. మార్కాపురం జిల్లాకు కరువు పరిస్థితులు తెలిసిన కలెక్టర్‌ను నియమించామని.. ఈ ప్రాంతంలో హార్టికల్చర్‌కు పెద్దపీట వేస్తామన్నారు. మార్కాపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని అన్నారు. హార్టికల్చర్ అభివృద్ధికి రూ.1 లక్ష కోట్ల ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రూ.40 వేల కోట్లు ప్రభుత్వం, రూ.60 వేల కోట్లు ప్రైవేట్ పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలతో స్థానిక యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఎఫ్‌పీఓల ద్వారా రైతుల ఆదాయం పెంచే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రామాయపట్నం పోర్టు, ఎయిర్‌పోర్ట్‌తో ఎగుమతులకు అవకాశముందని సీఎం అన్నారు. రోడ్లు, రైల్వే కనెక్టివిటీతో ప్రాంత అభివృద్ధి వేగవంతం చేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతులకు ఏడాదికి రూ.20 వేల సాయం అందిస్తున్నామని.. మైక్రో ఇరిగేషన్‌కు మళ్లీ ప్రోత్సాహం అందిస్తామన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.24 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. హంద్రీ-నీవా పూర్తి చేసి చివరి ప్రాంతాలకు నీళ్లు అందించామని వెల్లడించారు. పోలవరం ఆలస్యం వల్ల రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడిందన్నారు. అమరావతిని నిలిపివేయడం రాష్ట్రానికి నష్టమన్నారు. 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధికి రాజధాని అత్యంత కీలకమన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం హైదరాబాద్‌ను తీర్చిదిద్దామని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు మారతాయని ధీమా వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామ న్నారు. కులం, మతం ఆధారంగా కాకుండా అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే మార్కాపురం అభివృద్ధి జరిగిందని చంద్రబాబు తెలిపారు. తుంగభద్ర డ్యాం గేట్ల మరమ్మతులతో నీటి వృథాను అడ్డుకున్నామన్నారు. 33 కొత్త గేట్లను ఏర్పాటు చేసి ముగ్గురు ముఖ్యమంత్రులం జాతికి అంకితం చేశామని తెలిపారు. గంగా, కావేరి నదుల అనుసంధానం అవసరమన్నారు. దేశంలో విద్యుత్ గ్రిడ్ వ్యవస్థతో విద్యుత్ కొరత సమస్య తగ్గిందని చెప్పారు. సెల్‌ఫోన్ విప్లవం వల్ల ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. రైతుల్లో అభివృద్ధి దిశగా ఆలోచనా విధానం మారాలని సూచించారు. 2027 కల్లా పోలవరం పూర్తి చేస్తామని ప్రకటించారు. అక్కడి నుంచి నల్లమల సాగర్‌కు నీళ్లు తీసుకువస్తామన్నారు. అవసరమైతే నల్లమల సాగర్ నుంచి లిఫ్ట్ పెట్టి కావేరికి కూడా నీళ్లు ఇవ్వొచ్చన్నారు. దీని వలన ఐదు నదులు అనుసంధానం అవుతాయని.. నాలుగు రాష్ట్రాలు బాగుపడ తాయని చెప్పుకొచ్చారు. 'మార్కాపురం జిల్లా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మీ కంటికి కనిపించే నాయకుల్ని చూడొద్దు.. నన్ను చూడండి, పార్టీని చూడండి , ఎన్డీయే కూటమిని చూడండి. మీ ఆమోదం లేకపోతే ఎవరినీ నేను ఆమోదించను. అందరూ ఆమోదించే వ్యక్తి దొరకడం కూడా కష్టమే. పోలవరం నిర్వాసితులు త్యాగం చేశారు. అందుకే ఒకే నియోజకవర్గానికి ఒక జిల్లా ఇచ్చాను. వెలిగొండ ప్రాజెక్టు రైతులు రాష్ట్రానికి ఆదర్శం' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు ?

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురే కూర్చుని ఏం ఒప్పందాలు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఏపీలో గుండ్రేవుల ప్రాజెక్టులు కడతామంటుంటే మన ముఖ్యమంత్రి చారిత్రక ఒప్పందం అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులకు నీళ్లు ఇవ్వబోమని ట్రిబ్యునల్ చెప్తే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాన్ని రానీయకుండా అడ్డుకున్నామని, కానీ ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి తన శిష్యుడైన తెలంగాణలో సీఎం అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును ముందుకు తెచ్చారని ఆరోపించారు. ఆర్డీఎస్ కు పక్కా నీటి కేటాయింపులపై ఏమైనా స్పష్టమైన హామీ వచ్చిందా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన లేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కాంప్రమైజ్ అయినా బీఆర్ఎస్ అస్సలు ఒప్పుకోదని స్పష్టం

చేశారు. గత అరవై ఏళ్లలో కాంగ్రెస్ ఏడాదికి సగటున 4 టీఎంసీల చొప్పున అనుమతులు తెస్తే, బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున పర్మిషన్లు తెచ్చామని గుర్తుచేశారు. మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నామని, ఇంకా 138 టీఎంసీల అనుమతులు రావాల్సి ఉందని వివరించారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా 'బనకచర్ల' ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయిందని, ఆ నిద్రను తట్టిలేపింది బీఆర్ఎస్సేనని చెప్పారు. పాలమూరు పేరిట సమ్మక్క సారక్క ప్రాజెక్టును రేవంత్ రెడ్డి ఎండబెడుతున్నారని, తాగేందుకు మంచి నీళ్లు లేక పాలమూరు తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని మేడిగడ్డ గేట్లను రిపేర్ చెయ్యడం చేతకాదు గానీ, తుంగభద్ర గేట్ల రిపేర్ కోసం రేవంత్ రెడ్డి వెళ్తున్నారని విమర్శించారు. హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డికి హిట్లర్ స్ఫూర్తి అయితే, నీళ్ల విషయంలో రోమ్ తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి స్ఫూర్తి అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రి అయిన రేవంత్ రెడ్డి, తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావొద్దని హరీష్ రావు హితవు పలికారు. కాంగ్రెస్ వైఖరి వల్ల ఆంధ్రప్రదేశ్ సుజలం, కర్ణాటక సుఫలం, తెలంగాణ నిష్ఫలంగా మారుతోందని, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు ఒక్క చుక్క నీటి విషయంలో అన్యాయం జరిగినా కేసీఆర్, బీఆర్ఎస్ ఊరుకునే ప్రసక్తే లేదని తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.

# స్మార్ట్ కిచెన్స్ పేరుతో రోడ్డున పడేసే కుట్ర

**అమరావతి,జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)**

గవర్నమెంటు స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85 వేల మంది అక్కచెల్లెమ్మల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. దాదాపు 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు, వీరిలో చాలామంది ఉన్నారని... ఇప్పుడు, స్మార్ట్ కిచెన్స్ పేరుతో తన పార్టీవారి పొట్టలు నింపుతూ, అక్కచెల్లెమ్మలను మాత్రం రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 3 వేల వరకు పెంచామని జగన్ తెలిపారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వస్తే మరింత మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు... ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని తొలగించి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల తరఫున పోరాడుతామని, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే బకాయిపెట్టిన వారి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట మేరకు వారి జీతాలను కూడా పెంచాలని అన్నారు.

# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

**మొదటిపేజీ తరువాయి**

ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నేడు గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు.

గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. విస్తరణ ప్రణాళికల గురించి వివరిస్తూ.. రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా భారత్ ట్యాక్సీ వేగంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఈ వేదిక నుంచి నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. రాబోయే ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, మేము 500కు పైగా నగరాలకు చేరుకుంటాం. దేశంలో సేవలు అందని ప్రదేశమంటూ ఉండదు" అని అమిత్ షా నొక్కి చెప్పారు. జులై 31వ తేదీలోగా నాగ్‌పూర్, పుణే, ముంబై, లక్నో, చండీగఢ్, జైపూర్, కోల్‌కతా వంటి ఏడు కీలక నగరాల్లో సేవలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. భారత్ ట్యాక్సీ ప్రత్యేకత సహకార నమూనా అని అమిత్ షా తెలిపారు. ఇందులో డ్రైవర్లు కేవలం కాంట్రాక్టర్లుగా కాకుండా సంస్థలో వాటాదారులుగా, సభ్యులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే సుమారు ఏడు లక్షల మంది 'సారథులు' (డ్రైవర్-సభ్యులు) భారత్ ట్యాక్సీ కుటుంబంలో భాగమయ్యారు. ఈ రోజు మీరు కూడా ఈ కుటుంబంలో చేరడం చాలా సంతోషంగా ఉంది" అని గుజరాత్‌లో కొత్తగా చేరిన సభ్యులను ఉద్దేశించి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే మంత్రాన్ని సాకారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు. మొబిలిటీ, రవాణా రంగాల్లో సహకార ఉద్యమాన్ని విస్తరించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. భారత్ ట్యాక్సీలో చేరడం ద్వారా డ్రైవర్లు తమ శ్రేయస్సు, గౌరవం, భద్రతకు మార్గం సుగమం చేసుకున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత రవాణా రంగంలో భారత్ ట్యాక్సీ ఒక ప్రధాన సహకార సంస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# సీషెల్స్‌కు మోడీ

**మొదటిపేజీ తరువాయి**

. ప్రస్తుతం వయసు రీత్యా కంటిచూపు మందగించడం, వాసన శక్తి తగ్గడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, అది ఆరోగ్యంగానే ఉంది. ఈ అల్డాబ్రా జాతికి చెందిన భారీ తాబేలు సెషెల్స్‌లో పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పర్యావరణ పరిరక్షణకు చిహ్నంగా బొటానికల్ గార్డెన్స్‌లో ఒక మొక్కను నాటారు.

భారత్, సెషెల్స్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. సముద్ర భద్రత, బ్లూ ఎకానమీ, వాతావరణ మార్పుల నిరోధం వంటి కీలక అంశాల్లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. దౌత్యపరమైన పర్యటనలో ఇలాంటి ఆసక్తికరమైన సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'

**హైదరాబాద్ జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)**

హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని యూఎస్ కాన్సులేట్ ప్రధాన రహదారికి తెలంగాణ ప్రభుత్వం 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేసింది. ఈ అసాధారణ గౌరవం పట్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హర్షం వ్యక్తం చేస్తూ భారతదేశానికి, తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో హైదరాబాద్‌లోని రోడ్డు ప్రారంభోత్సవ చిత్రాలను పంచుకుంటూ ట్రంప్ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "భారతదేశంలోని హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పాటైన 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. పదవిలో ఉన్న ఒక అమెరికా అధ్యక్షుడికి ఈ విధంగా గౌరవం దక్కడం చరిత్రలోనే ఇదే తొలిసారి. థాంక్యూ!" అని ఆయన పేర్కొన్నారు. గతంలో 'యూఎస్ కాన్సులేట్ రోడ్డు'గా పిలిచిన నానక్‌రామ్‌గూడ లోని ఈ రహదారి.. అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉంటుంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి ప్రపంచ ప్రసిద్ధ అమెరికన్ ఐటీ దిగ్గజాల క్యాంపస్‌లు కూడా ఈ రోడ్డు పరిసరాల్లోనే ఉన్నాయి. అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించి 250 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన 'ఫ్రీడమ్ 250' వేడుకల వేదికగా ఈ వారం ప్రారంభంలో నూతన నామకరణ ఫలకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. భారత్-అమెరికా దేశాల మధ్య ఉన్న దృఢమైన ద్వైపాక్షిక సంబంధాలకు, గ్లోబల్ టెక్ హబ్‌గా అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ సాధిస్తున్న వృద్ధికి ఈ నిర్ణయం ఒక నిదర్శనమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. 2025 చివరలో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్ ఫోరమ్ సదస్సులోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనను ప్రకటించారు. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక బోర్డు ఆవిష్కరణ కార్యక్రమంలో భారత పర్యటనలో ఉన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు స్వయంగా పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్



# నేరాలపై ఉక్కుపాదం.. జిల్లాలో ముమ్మర విజిబుల్ పోలీసింగ్

## రాత్రివేళల్లో కట్టుదిట్టమైన తనిఖీలు.. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

### “స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో“తో రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**
జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు భద్రతాభావం కల్పించడమే లక్ష్యంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌ను మరింత ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్ల పరిధిలో రాత్రివేళల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేస్తూ నేరాల నివారణకు చర్యలు చేపడుతున్నారు. కర్నూలు నగరంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ బృందాలు ప్రధాన కూడళ్లు, రహదారులపై విస్తృత తనిఖీలు నిర్వహించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టాయి.రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు “స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో“ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, అలసటతో ప్రయాణించే వాహనదారులకు ముఖం కడుక్కొని, కాసేపు విశ్రాంతి తీసుకుని ప్రయాణం కొనసాగించాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమానికి వాహనదారుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.ప్రజలు ఎల్లప్పుడూ పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే డయల్-112 లేదా డయల్-100కు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# పద్ధతి మార్చుకోవాలి

## : అన్న క్యాంటీన్ పర్యవేక్షణపై కమిషనర్ ఆగ్రహం

### సిబ్బంది కొరతపై తీవ్ర అసహనం పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి హెచ్చరిక







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**అన్న క్యాంటీన్లలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, సిబ్బంది కొరతపై నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, విధుల్లో ఉండాల్సిన ఏడుగురు సిబ్బందిలో కేవలం ముగ్గురు మాత్రమే ఉండటాన్ని గమనించి పర్యవేక్షక యంత్రాంగాన్ని ఫోన్‌లో నిలదీశారు.గతంలో పలుమార్లు హెచ్చరించినప్పటికీ విధానంలో మార్పు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషనర్, ఇదే పరిస్థితి కొనసాగితే అన్న క్యాంటీన్ సీఈఓకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.అనంతరం వై. జంక్షన్, బళ్లారి చౌరస్తా, సంతోష్ నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి పారిశుద్ధ్య కార్మికుడి వద్ద తప్పనిసరిగా ఎనిమిది డస్ట్‌బిన్‌లు ఉండాలని ఆదేశించారు.ప్రధాన రహదారులు, జాతీయ రహదారులకు ఇరువైపులా ఉన్న వాణిజ్య దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని, జాప్యం చేసే దుకాణాల నుంచి రుసుము వసూలు చేసి బిన్‌లు అందజేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆలీం బాషా, రవి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతు, కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి జూన్ 30న ‘చలో విజయవాడ‘

## రైతులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

### ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. జగన్నాథం, జిల్లా కార్యదర్శి పి. పంపన్న గౌడ్




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**
ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచినా రైతులు, కౌలు రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. జగన్నాథం, జిల్లా కార్యదర్శి పి. పంపన్న గౌడ్ ఆరోపించారు. కర్నూలు సీఐటీయూ (సీఆర్భవన్)లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద చేపట్టనున్న “చలో విజయవాడ“ కార్యక్రమాన్ని రైతులు పెద్దఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ రాష్ట్రం తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేయాలని, ‘అన్నదాత సుఖీభవ‘ పథకం కింద అందించే సాయాన్ని రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, 50 సంవత్సరాలు దాటిన రైతులకు నెలకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు.
ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.4,400 కోట్ల పంట బీమా పరిహారాన్ని వెంటనే చెల్లించి, ఉచిత పంట బీమా పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.1,200 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేయాలని, ఆర్బీఐ నిబంధనల ప్రకారం కౌలు రైతులకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.2 లక్షల వరకు పంట రుణాలు అందించాలని కోరారు.
రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు తగ్గించాలని, డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ కమిటీ సిఫారసుల మేరకు ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి అన్ని పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర ప్రకటించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, రైతులకు పంట రుణాలపై వడ్డీ రాయితీ బకాయిలు రూ.500 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
ఈ డిమాండ్ల సాధన కోసమే జూన్ 30న విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.
ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునెప్ప, కర్నూలు నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి చింతల మహేష్, రైతు సంఘం సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు, కల్లూరు మండల కార్యదర్శి రాముడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ బస్తిపాటి నాగరాజు

### సీఎంఆర్ఎఫ్ ద్వారా 8 మంది లబ్ధిదారులకు రూ.9.46 లక్షల చెక్కుల పంపిణీ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**
పేదల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. పంచలింగాల గ్రామంలోని తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా 8 మంది లబ్ధిదారులకు రూ.9,46,557 విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, పేదల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులను త్వరితగతిన విడుదల చేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పేదలకు అవసరమైన అన్ని విధాలా అండగా నిలుస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు టూ టౌన్ పోలీసులకు ఎస్వీ మోహన్ రెడ్డి ఫిర్యాదు

## - బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్

### జగన్‌పై వ్యాఖ్యలు.. ఎమ్మెల్యేపై ఫిర్యాదు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**
మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి పై కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్. వి. మోహన్ రెడ్డి కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలను అనంతరం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో విద్వేషాలు, ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)-2023లోని సంబంధిత నిబంధనల ప్రకారం ఎమ్మెల్యేతో పాటు ఆ వ్యాఖ్యలను ప్రచారం చేసిన వారిపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు వద్దే డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఓటర్లు, రాజకీయ పార్టీలు సహకరించాలి: ఈఆర్వో చల్లా ఓబులేసు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఓటరు ఇంటి వద్దకే వెళ్లి పూర్తిస్థాయిలో ముగించాలని, అదే సమయంలో డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. బిఎల్వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించిన ఆయన, అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అందరూ సహకరించాలని కోరారు.
ఇంటింటికి వచ్చే బిఎల్వోలకు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఓటర్లకు సూచించారు. అలాగే 2002 నాటి కుటుంబ సభ్యుల ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంచాలని కోరారు.
ఓట్ల తొలగింపుపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని, ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించిన ప్రతి ఓటరు పేరు డ్రాఫ్ట్ జాబితాలో ప్రచురించబడుతుందని స్పష్టం చేశారు. ఫారాలు అందని వారు వెంటనే బిఎల్వోలను సంప్రదించాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని, బిఎల్వోలు క్షేత్రస్థాయిలో పర్యటించే సమయంలో తప్పనిసరిగా బిఎల్ఏలను పంపించాలని సూచించారు. ఫారాల పంపిణీ, పూరింపుతో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ఈఆర్వోలు, రెవెన్యూ అధికారులు, నగరపాలక సంస్థ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు చట్ట సవరణ చేయాలి: ఫ్యాప్టో

## ప్రత్యేక టెట్ నిర్వహించి ఉత్తీర్ణత మార్కులను 40 శాతంగా నిర్ణయించాలని ప్రజాప్రతినిధులకు వినతిపత్రం








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**
ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయాలని కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎం. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.
రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు కర్నూలులో జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎం. మధుసూదన్ రెడ్డి (ఆప్టా జిల్లా అధ్యక్షుడు), సెక్రటరీ జనరల్ భాస్కర్ (బీటీఏ) నాయకత్వంలో ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించారు.
చట్ట సవరణ జరిగే వరకు ఇన్-సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక టెట్ పరీక్ష నిర్వహించాలని, అలాగే అందరికీ సమానంగా ఉత్తీర్ణత మార్కులను 40 శాతంగా నిర్ణయించాలని వినతిపత్రంలో కోరారు.
ఈ మేరకు కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాడు నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత వెంకట రెడ్డికి మెమొరాండంలు అందజేశారు.
ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఇన్-సర్వీస్ టీచర్ల సమస్యను అర్థం చేసుకుని సానుకూలంగా స్పందించినట్లు ఫ్యాప్టో నాయకులు తెలిపారు. లోక్‌సభలో చట్ట సవరణ కోసం కృషి చేస్తానని ఎంపీ బస్తిపాడు నాగరాజు హామీ ఇవ్వగా, రాష్ట్ర శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న, ఏపీటీఎఫ్-1938 జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్, హేమంత్, వెంకట శేషయ్య, ఏపీటీఎఫ్-257 నాయకుడు ఖాసింజీ, యూటీఎఫ్ నాయకులు బషీర్, హుస్సేన్, ప్రధానోపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే గొడ్డలి పార్టీ కుట్రలు ఇక సాగవు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ ...కప్పట్రాల బోజమ్మ**

**- అమరావతి రైతుల ఆగ్రహానికి కారణం వైసీపీ ద్వంద్వ వైఖరే...**



**దేవనకొండ జూలై 27 ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-** అమరావతి విషయంలో రాష్ట్ర ప్రజలను, రైతులను మోసం చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు మళ్లీ రైతుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల భోజమ్మ తీవ్రస్థాయిలో విమర్శించారు... అమరావతి రాజధానిని ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేసి, వేలాది మంది రైతుల జీవితాలతో చెలగాటమాడిన వారే ఇప్పుడు 'అమరావతి రైతు పరిరక్షణ' పేరుతో కొత్త నాటకాలు ఆడటం సిగ్గుచేటు.... ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అందుకే వైసీపీ నాయకులు ఎక్కడికి వెళ్లినా తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు అని అన్నారు . రాజకీయాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, ప్రజల సహనాన్ని పరీక్షిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిస్పందనే వస్తుంది.... ప్రజలను రెచ్చగొట్టి ఆ తర్వాత బాధితులమని నటించడం వైసీపీకి అలవాటైపోయింది.... ఆ రాజకీయాలకు కాలం చెల్లింది అని భోజమ్మ అన్నారు. అమరావతి రైతుల నిరసనలను అణచివేసేందుకు వైసీపీ పాలనలో ఎలాంటి దౌర్జన్యాలు జరిగాయో రాష్ట్ర ప్రజలకు ఇంకా గుర్తున్నాయని, ఇప్పుడు అదే రైతుల పేరుతో రాజకీయ పర్యటనలు చేయడం పూర్తిగా అవకాశవాద రాజకీయమని విమర్శించారు... గొడ్డలి పార్టీ నాయకుల పర్యటన సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు విధుల్లో ఉన్న పోలీసులపైనే దాడి చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఈ ఘటనలో పలువురు పోలీసులు గాయపడటం అత్యంత విచారకరమని, ప్రజాస్వామ్యంలో పోలీసులపై దాడులకు ఎలాంటి సమర్థన ఉండదని స్పష్టం చేశారు. ప్రజలను రెచ్చగొట్టడం... ఉద్రిక్తతలు సృష్టించడం... తర్వాత నాటకాలు ఆడటం గొడ్డలి పార్టీ రాజకీయాలుగా మారాయి. అలాంటి చౌకబారు రాజకీయాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇక ఏమాత్రం నమ్మరు. అమరావతి రైతుల మనోభావాలను గౌరవించాల్సిందే తప్ప, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలి అని కప్పట్రాల బోజమ్మ హెచ్చరించారు....

# కరిడికొండ బాలుడు రాజశేఖర్ కుటుంబానికి జనసేన పార్టీ ఆర్థిక సాయం





**దేవనకొండ జూన్ 27 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** దేవనకొండ మండలం కరిడికొండ గ్రామానికి చెందిన మాదిగ రాజశేఖర్ (14) నీటి కుంటలో మునిగి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషాద ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేసింది. ఈ దుర్ఘటనలో తమ కుమారుడిని కోల్పోయిన మాదిగ కృష్ణ, లక్ష్మి దంపతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ విషాదకర ఘటన విషయం తెలుసుకున్న వెంటనే, జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తెర్నేకల్ వెంకప్ప గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి రూ.25,000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నేతలు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం జనసేన పార్టీ బాధ్యత అని పేర్కొన్నారు. రాజశేఖర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. బాధలో ఉన్న కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**తాగునీరు, డ్రైనేజీల సమస్య లేకుండా చూడండి -అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన**

**ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం**



**అనంతపురం సంక్షేమం, జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్):** రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. తన క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. నాలుగు పంచాయతీల్లో ఉన్న సమస్యల గురించి చర్చించారు. ప్రస్తుతం తాగునీరు ఎంత మేర సరఫరా అవుతోంది.. ఎక్కడైనా సమస్య ఉందా అని ఆరా తీశారు. అలాగే డ్రైనేజీ సమస్యల గురించి ఆరా తీశారు. త్వరితగతిన చేపట్టాల్సిన వాటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే తాగునీటి సమస్య ఎక్కడా లేకుండా చూసుకోవాలన్నారు. జలజీవన్ మిషన్ కింద చేపడుతున్న పనులు పురోగతి కూడా చర్చించారు. ఆ పనులను వేగవంతం చేయాలన్నారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్, డీఈలతో సమావేశం నిర్వహించారు. అనంతపురం డిపోకు కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు వచ్చిన నేపథ్యంలో వాటిని ఎక్కడ వినియోగించాలన్నది చర్చించారు. అనంతపురం డిపోకి కేటాయించిన ఎలక్ట్రిక్ బస్సులను ఇక్కడే వినియోగించాలని.. ప్రయాణికుల అవసరం కూడా ఎక్కువగా ఉందన్నారు. వీటితో పాటు పాత బస్సులను కూడా ఎక్కడిక్కడే ఉండేలా వేరే డిపోలకు పంపించకుండా యధావిధంగా ఉంచాలని ఆదేశించారు. స్త్రీ శక్తి పథకం అమలవుతున్న నేపథ్యంలో కొత్త బస్సుల అవసరం ఎక్కువగా ఉందన్నారు. జిల్లా కేంద్రం నుంచి రాకపోకలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి.. బస్సులను అవసరం ఎక్కువగా ఉంటుందన్నారు. అలాగే ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక స్టాండ్ ఏర్పాటు గురించి కూడా చర్చించారు. మరోవైపు పౌరసరఫరాల శాఖ అధికారులతో కూడా ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న రేషన్ పంపిణీ గురించి చర్చించారు. 60ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరఫరా చేయాలన్నారు. దీని పై ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రేషన్ బియ్యం తూకాలు కూడా కచ్చితంగా ఉండాలని.. ఎవరైనా బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# ఫ్యాక్షన్ రాజకీయాలపై జేసీ ఫైర్

## వైసీపీ నేతలకు ఘాటు హెచ్చరికలు



**అనంతపురం ప్రతినిధి, జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్):** తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం అనంతపురం లక్ష్మీ నగర్ నివాసంలో ఆయన పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.

**మూడేళ్ల తర్వాత మనపై దాడులు జరగొచ్చు**

ఈ సందర్భంగా జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత వైయస్సార్సీపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాడిపత్రి వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన ఇంటికి కత్తులు గొడవలతో చంపడానికి వచ్చి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. కేతిరెడ్డి హత్య రాజకీయాలని తెర లేపారని విమర్శించారు. వైసిపి నాయకులు గత చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. మూడేళ్ల తర్వాత మనపై దాడులు జరగొచ్చు అని జెసి ప్రభాకర్ రెడ్డి వైసీపీ నాయకుపై ఏ ఊర్లో ఉన్నా సరే వారిపై ముందే దాడికి సిద్ధం కావాలని తీవ్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. మనమందరం కష్టపడి చెమటోర్చి రక్తాన్ని దార పోసి వారిని రాజకీయంగా పైకి తెచ్చామన్నారు. కానీ మనల్ని కొడతాం అంటే ఎందుకు ఊరుకోవాలని, ఏయ్ వెంకట్రాం మొదలుపెట్టు అని పెద్దారెడ్డి ఒక ఫ్యాక్షనిస్టు అని ... వెనకేసుకొస్తున్నది వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, ఉరవకొండ వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, వైయస్సార్ సిపి మాజీ ఎంపీ తలారి రంగయ్య వీరి ముగ్గురేనని తీవ్ర అనుచిత వ్యాఖ్యలతో హెచ్చరించారు. దీంతో తాడిపత్రి రాజకీయాలు మరింత వేడెక్కాయి. మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు జిల్లాలో రాజకీయ దుమారం రేపుతున్నాయి.

**ఇంట్లోకి చొరబడి బెదిరించడం ప్రజాస్వామ్యమా**

అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నాయకులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలకు పాల్పడ్డారని, ఇప్పుడు కూడా అదే ధోరణిని కొనసాగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎస్పీ కార్యాలయం ఎదుట వైసీపీ నాయకులు మూడు గంటలపాటు ధర్నా నిర్వహించ గలిగారంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం సజీవంగా ఉందని అన్నారు. కానీ అదే సమయంలో టీడీపీ మహిళా కార్యకర్తలపై హత్యాయత్నం (307) కేసులు నమోదు చేయడం ఏ ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే టీడీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు నమోదు చేశారని విమర్శించారు. తాడిపత్రిలో గత కొన్నేళ్లుగా చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ, మా ఇంట్లోకి చొరబడి బెదిరించడం ప్రజాస్వామ్యమా.. ఫ్యాక్షన్ చేస్తామని హెచ్చరించడం ప్రజాస్వామ్యమా.. రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చు కానీ దౌర్జన్యాలకు, హింసకు తావు ఉండకూడదు అని అన్నారు. పెద్దారెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, ఆయన నేర చరిత్ర గురించి ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి కంటే దాడులు, బెదిరింపులు, అక్రమాలు, కక్ష రాజకీయాలే ఎక్కువ జరిగాయని జేసీ ఆరోపించారు. వైసీపీ నేతలు జిల్లాకు ఏ అభివృద్ధి పని చేశారో చెప్పాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులు తీసుకురాలేకపోయారు. కానీ రాజకీయ ప్రత్యర్థులను వేధించడంలో మాత్రం ముందున్నారు అని విమర్శించారు.

**దేవాలయ హుండీ నిధుల దుర్వినియోగం**

జిల్లాలో గంజాయి సాగు, అక్రమ రవాణా వ్యవహారాలపై కూడా జేసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గంజాయి సాగు, సరఫరా వెనుక వైసీపీ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. యల్లనూరు మండలం కొడవండ్లపల్లి గ్రామంలోని దేవాలయ హుండీ నిధుల దుర్వినియోగం వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, ఆ ఘటనలో వైసీపీ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదైందని పేర్కొన్నారు. దేవాలయాల సొమ్మును కూడా వదలకుండా దుర్వినియోగం చేశారంటూ ఆరోపించారు. అనంత వెంకట్రామిరెడ్డి కుటుంబాన్ని ఉద్దేశించి కూడా జేసీ వ్యాఖ్యలు చేశారు. ఆయన తండ్రిపై దాడి జరిగినప్పుడు దాని వెనుక ఎవరి పాత్ర ఉందో ప్రజలకు తెలుసు. కేతిరెడ్డి కుటుంబం పాత్ర లేదని చెప్పగలరా అని ప్రశ్నించారు. టీడీపీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేసిన జేసీ, కార్యకర్తలపై ఎలాంటి దాడులు జరిగినా సహించం. చట్టపరంగా, రాజకీయంగా గట్టిగా ఎదుర్కొంటాం. కార్యకర్తలే తమకుమొదటి ప్రాధాన్యత అని చెప్పారు.

**ఎవరు బెదిరించినా చట్టపరంగా సమాధానం ఇస్తాం**

తెలుగుదేశం కార్యకర్తలు ఇకపై మరింత అప్రమత్తంగా ఉండాలి. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి. దౌర్జన్యాలకు భయపడాల్సిన అవసరం లేదు. ఎవరు బెదిరించినా చట్టపరంగా సమాధానం ఇస్తాం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నారా లోకేష్, చంద్రబాబు నాయుడు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించిన జేసీ, పార్టీ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. అందులో భాగంగా తాడిపత్రిలో మళ్లీ అరాచక రాజకీయాలకు తావివ్వమన్నారు. అలాగే శాంతిభద్రతలను భంగం కలిగించే వారిపై చర్యలు తప్పవన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉంది అని టీడీపీ కార్యకర్తలు ఐక్యంగా ఉంటే ఎలాంటి శక్తి కూడా మనల్ని భయపెట్టలేవు అని జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# చెత్తతో సంపద తయారీ

**ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ఆదర్శం**

**స్వచ్ఛతతో పాటు స్వయం సమృద్ధి దిశగా అడుగులు -గ్రామపంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్**





**అనంతపురం రూరల్, జూన్ 27,( రిపబ్లిక్ న్యూస్):** చెత్తతో సంపద తయారీ చేయవచ్చని గ్రామపంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్ అన్నారు. గ్రామపంచాయతీలో చెత్తతో సంపద కేంద్రాలలో వర్మి కంపోస్ట్ ఎరువులు తయారు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. స్వచ్ఛత, శుభ్రతతో అనంతపురం రూరల్ మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గ్రామంలోని 1,350 ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం ద్వారా స్వచ్ఛతతో పాటు పంచాయతీకి ఆదాయం సమకూరుతోందని అన్నారు

రాష్ట్ర ప్రభుత్వం సూచించిన చెత్త నుంచి సంపద కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేస్తూ ఇతర గ్రామపంచాయతీలకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు.

**రోడ్ల ప్రక్కన చెత్తను తొలగించడంతో గ్రామం పరిశుభ్రం**

ఈ సందర్భంగా వర్ల శంకర్ మాట్లాడుతూ గ్రామంలో సేకరించే తడి చెత్తను నాడెప్ గుంతల్లో పశువుల పేడతో కలిపి రెండు నెలల పాటు కుళ్లబెట్టి, అనంతరం వర్మీ బెడ్లలోకి మార్చి వానపాముల సహాయంతో నాణ్యమైన సేంద్రియ వర్మీ కంపోస్ట్‌గా తయారు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 600 కిలోల వర్మీ కంపోస్ట్ అందుబాటులో ఉండగా, రైతులకు విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇటీవల వర్మీ కంపోస్ట్ విక్రయం ద్వారా గ్రామపంచాయతీకి దాదాపు రూ.10 వేల ఆదాయం సమకూరిందన్నారు. పొడి చెత్తను స్వచ్ఛరథం ద్వారా సేకరించి రీసైక్లింగ్ కేంద్రాలకు పంపిస్తున్నామని అదే సమయంలో గ్రామ ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులను కూడా అందించే విధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రతి బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా రహదారుల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నామని, గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడిందని పేర్కొన్నారు.

**నీటి సౌకర్యంతో .. భవిష్యత్తులో మరింత ఆదాయం**

గ్రామపంచాయతీ స్వంత వనరులను పెంపొందించే లక్ష్యంతో ఎస్‌డబ్ల్యూపీసీ (ఎస్ డబ్ల్యూ పిసి) షెడ్‌లో వర్మీ కంపోస్ట్ తయారీతో పాటు పండ్ల మొక్కలు, ఆకుకూరలు, కూరగాయల సాగును చేపట్టారు. పనస, జామ, సపోటా, మామిడి, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, అంజూర, బాదం, నేరేడు, వాటర్ ఆపిల్, ఎర్రచందనం తదితర 15 రకాల మొక్కలను పెంచుతున్నారు. బోర్ నీటి సౌకర్యం ఉండటంతో భవిష్యత్తులో మరింత ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఈ కేంద్రంలో తయారయ్యే సేంద్రియ ఎరువులను గ్రామ రైతులు, ఉద్యాన రైతులకు విక్రయించడంతో పాటు ఇక్కడ పండించే ఆకుకూరలు, కూరగాయలను స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు సరఫరా చేసే ప్రణాళికను రూపొందిస్తున్నారు.

**స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి**

గ్రామపంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు, పారిశుధ్య కార్మికులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందిస్తున్న గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన కుటుంబాలు కూడా చెత్తను వేరు చేసి అందించి గ్రామాన్ని పూర్తిస్థాయి స్వచ్ఛ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఉప్పరపల్లిలో అమలు చేస్తున్న చెత్త నుంచి సంపద నమూనా రాష్ట్రంలోని ఇతర గ్రామపంచాయతీలకు స్ఫూర్తిగా నిలుస్తోందని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం అధికారులు ప్రశంసించారు.

# పోలియోపై అవగాహన ర్యాలీ

**పల్స్ పోలియో నిర్మూలన అందరి బాధ్యత**

**డీఎంహెచ్‌ఓ డా. ఈ.బి. దేవి**






**అనంతపురం సంక్షేమం, జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్):** పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ.బి. దేవి పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం పట్టణంలో జాతీయ పల్స్ పోలియో పై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఆర్ట్స్ కాలేజ్ మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీ సప్తగిరి సర్కిల్ వరకు కొనసాగింది. పోలియోను తరిమికొడదాం, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ప్రజల్లో చైతన్యం కల్పించారు. అనంతరం సప్తగిరి సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేసి పోలియో నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డా. ఈ.బి. దేవి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు అందేలా పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా అందరూ సమీప పోలియో బూత్‌కు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి డా. ప్రసన్న భారతి, డెమో నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, ఆరోగ్య విద్యాధికారి గంగాధర్, సిబ్బంది వెంకటేష్, కిరణ్‌తో పాటు మహిళా శిశు సంక్షేమశాఖ, ఐసీడీఎస్ అధికారులు, అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఏఎన్‌ఎం కళాశాల, శ్రీ సాయి, సవీర, నిర్మల, గౌతమి నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ విజయవంతం చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888
ఆదివారం 28 జూన్ 2026

# నగరడోన గ్రామంలో పల్స్ పోలియో జీవితానికి రెండు చుక్కలు అవగాహన ర్యాలీ




**చిప్పగిరి, జూన్, 27,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో పల్స్ పోలియో జీవితానికి రెండు చుక్కలు వేయించండి అని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమం మెడికల్ అధికారి అఫ్రోజ్ జహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని,ఈ ఆదివారం అనగా 28 వ తేదీ అందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలని ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ వి గీత, ఆశ వర్కర్లు దీనమ్మ, విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరి, కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

## నియోజకవర్గ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి





**చిప్పగిరి,, జూన్, 27,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పిగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు,అక్కడి వసతులను మరియు విద్యా విధానాన్ని నిశితంగా పరిశీలించారు, అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా మాట్లాడి విద్యార్థుల విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు,విద్యార్థినులతో ముఖాముఖికాసేపుముచ్చటించారు.పాఠశాలలో అందుతున్న విద్యా బోధన ఎలా ఉంది?భోజనం మరియు తాగునీటి వసతులు సరిగ్గా అందుతున్నాయా?హాస్టల్ గదులు, మరుగుదొడ్ల పరిశుభ్రత ఎలా ఉంది?అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించాలని ఆమె అక్కడి సిబ్బందికి సూచించారు, విద్యార్థినుల భవిష్యత్తుకు మరియు వారి భద్రతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ మధుసూదన్ పై చర్యలు తీసుకోవాలి

## -ఎస్ఎఫ్ఐ డిమాండ్




**ఎమ్మిగనూరు, జూన్, 27(,ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు మండల మరియు పట్టణ ప్రభుత్వ పాఠశాలల్లో కల్చరల్ మరియు స్పోర్ట్స్ నిర్వహణ కోసం విడుదల చేసిన నిధులలో చేతివాటం చూపుతున్న మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మువ్వా రామలింగం వినతిపత్రం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాము, పి ఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 3, 4 తేదీలలో నిర్వహించాల్సిన కల్చరల్ మరియు స్పోర్ట్స్ కార్యక్రమాల కోసం ప్రతి పాఠశాలకు రూ. 20,103/- నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. ఎమ్మిగనూరు మండలంలోని ఎంఈఓ-2 పరిధిలోని 13 పాఠశాలలకు కూడా ఈ నిధులు విడుదలైనప్పటికీ, సంబంధిత మండల విద్యాశాఖ అధికారి-2 మధుసూదన్ ఈ నిధులను పూర్తిగా పాఠశాలలకు అందించకుండా, ప్రధానోపాధ్యాయులను బెదిరించి సంతకాలు తీసుకుని కేవలం రూ. 17,000/- మాత్రమే ఇచ్చినట్లు ఆరోపించారు. ఈ విషయం బయటకు వెల్లడిస్తే ఉద్యోగాల నుండి తొలగిస్తామని హెచ్చరిస్తూ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విధంగా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ ఎంఈఓ-2 హోదాకు కళంకం తెచ్చిన మధుసూదన్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, విడుదల చేసిన పూర్తి మొత్తాన్ని 13 పాఠశాలలకు అందించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుని, ఆయనను వెంటనే ఎంఈఓ-2 హోదా నుండి తొలగించాలని కోరారు. ఇకముందు ప్రతి పాఠశాలకు నిధులను చెక్కుల రూపంలో పారదర్శకంగా చెల్లించే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# భాష్యంలో స్కూలులో మొక్కల నాటే కార్యక్రమం





**ఎమ్మిగనూరు, జూన్, 27,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ వైస్ చైర్మన్ హనుమంతరావు మరియు రాయలసీమ 1 కవిత గారి ఆదేశాల మేరకు కిండర్ గార్డెన్ విద్యార్థిని విద్యార్థులకు మొక్కల యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది . ఇందులో విద్యార్థిని విద్యార్థులు తెచ్చిన మొక్కలను పాఠశాల ఆవరణంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, పిల్లలు చేత నాటించడం జరిగింది. ఇందులో జెడిఓ శ్రీమతి కవిత పిల్లలకు మొక్కలను ఎలా పెంచాలి మొక్కలు కావలసిన ఆహార పదార్థాలను ఎలా అందివ్వాలి మొక్కలు పెంచడం వల్ల కలిగే లాభాలను తెలియజేయడం జరిగింది. ఇందులో భాష్యం ప్రిన్సిపల్ నాగరాజు హెచ్‌ఎం అనురాధ పాల్గొనడం జరిగింది.

# చిప్పిగిరిలో టీడీపీ 'సార్' ప్రోగ్రామ్ అవగాహన సదస్సు






**చిప్పిగిరి, జూన్, 27,( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పిగిరి మండల కేంద్రంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ "సార్" ప్రోగ్రామ్‌పై అవగాహన సదస్సు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శ వైకుంఠం జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై, అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ప్రతి ఒక్క కార్యకర్త మరియు నాయకుడు బాధ్యతగా వ్యవహరించి ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా మరియు బోగస్ ఓట్లను తొలగించేలా బూత్ స్థాయిలో గట్టి నిఘా ఉంచాలని దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో క్లస్టర్ ప్రభాకర్ ,మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప, సీనియర్ నాయకుడు రామదుర్గం తిమ్మయ్య, నేమకల్ లాయర్ వలి, సన్నప్ప,చిప్పగిరి వైకుంఠం వెంకటేశ్వర్లు, బెల్డోన వెంకటేశ్వర్లు, కోనంకి శ్రీనివాసులు, సంఘాల చంద్ర, భాస్కర్, తిమ్మాపురం శస్త్ర కాలేజ్ చంద్రశేఖర్, నాగిరెడ్డి, నగరడోన నాగార్జున, కోట్ల వెంకటేశ్వర్లు, గొల్ల రామకృష్ణ, చిప్పగిరి జనార్ధన్ స్వామి, బోగేస స్వామి, మీసాల రామాంజనేయులు, నంచర్ల శివలింగ, మేకల రామాంజనేయులు, బంటనహాళ్ సురేష్, ఏరూరు నరసింహులు, దేవక్క గారి జయన్న, రామదుర్గం రామచంద్ర, సోమశేఖర్ నాయుడు,మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు, క్షేత్రస్థాయి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల హక్కులను కాపాడటం ప్రతి బీఎల్‌ఏ బాధ్యత





## ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి

**చిప్పగిరి, జూన్, 27,( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండలం నగరడోణ, తిమ్మాపురం, నేమకల్, సంఘాల, బెల్డోన, కుందనగుర్తి గ్రామంలో వైయస్సార్సీపి బూత్ లెవెల్ ఏజెంట్లకు లకు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై గ్రామాలలోకి వెళ్లి సమగ్ర శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బుసినే విరుపాక్షి మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నైనా క్షేత్రస్థాయిలో అడ్డుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ప్రత్యేక సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం, అనర్హులను చేర్చడం, మ్యాపింగ్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు,ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించి, ఎలాంటి అక్రమాలు జరిగినా వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని బీఎల్‌ఏలకు సూచించారు. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం హయాంలో ఎన్నికల వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు, ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కును హరించే ఏ కుట్రనైనా వైయస్ఆర్ సీపీ ప్రజలతో కలిసి తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఎల్‌ఏలకు జు=మీా, చీమ్రా, ఫారం-6, ఫారం-7, ఫారం-8, సెల్ఫ్ మ్యాపింగ్, ప్రాక్సీ మ్యాపింగ్, ఓటర్ల ధృవీకరణ, అభ్యంతరాల నమోదు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో, ప్రతి బూత్‌లో ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం అప్రమత్తంగా పనిచేయాలని,
ఒక్క అర్హత కలిగిన ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని సూచించారు.. రాబోయే రోజుల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వైయస్ఆర్ సీపీ ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా వ్యవహరిస్తారు,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున, చిప్పగిరి సురేష్ రెడ్డి, నగరడోన లింగారెడ్డి, తిమ్మారెడ్డి, శివరామిరెడ్డి, రామాంజనేయరెడ్డి, గారింటి నాగేంద్ర, గుజ్జుల రామాంజనేయులు, బోయ మచ్చ, సొట్టన్న గారి నాగేంద్ర, వైయస్సార్ మండల కన్వీనర్, కో కన్వీనర్, రాష్ట్ర & జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు, మండల సీనియర్ నాయకులు,సర్పంచ్లు, ఎంపీటీసీ లు, బూత్ ఏజెంట్ లు,వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు సభ్యులు పార్టీ సోషల్ మీడియా విభాగం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం

**ఉండవల్లిలో రైతు పరిరక్షణ కమిటీ నేతలపై దాడులు దుర్మార్గం**

**అనంతలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన**

**కూటమి పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు**

**తాడిపత్రిలో శాంతియుత నిరసన తెలుపుతామంటే మాపై కేసులా?**

**నీయమ్మ..నా కొడకల్లారా అంటున్న జేసీ ప్రభాకర్‌రెడ్డిపై చర్యలుండవా?**

**అధికారం ఉందని విర్రవీగితే భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోకతప్పదు**

**వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపాటు**




**అనంతపురం ప్రతినిధి, జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలో ఏ వర్గానికి కష్టం వచ్చినా మొదటగా గుర్తుకు వచ్చేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని, బాధితులకు అండగా పోరాటం చేసేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో రైతుల ఆహ్వానం మేరకు రాజధాని రైతుల పొలాలను పరిశీలించేందుకు వెళ్లిన రైతులు, రైతు పరిరక్షణ కమిటీ నేతలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందంపై టీడీపీ గూండాలు దాడి చేయడాన్ని ఖండిస్తూ శనివారం సాయంత్రం అనంతపురంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు తన రాజకీయ లబ్ధి కోసం తెలంగాణ ముఖ్యమంత్రి వద్ద రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను తాకట్టు పెట్టారన్నారు. అదే తరహాలో తన ఆర్థిక లబ్ధి కోసం రాజధాని పేరుతో రైతుల భూములను లాక్కుంటున్నారని విమర్శించారు. గతంలోనే రాజధాని కోసం 30 వేల ఎకరాలు తీసుకున్నారని, ఇప్పుడు ల్యాండ్ పూలింగ్ పేరుతో మరో 50 వేల ఎకరాలను తీసుకుంటున్నారని తెలిపారు. భూములు ఇవ్వని రైతులను బెదిరిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే రాజధాని ప్రాంతంలో ఉన్న కొండవీటి వాగు నుంచి రైతుల భూముల్లోకి నీటిని పంపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై బాధిత రైతులు అధికారులను సంప్రదించినా న్యాయం జరగడం లేదన్నారు. ఈ నేపథ్యంలోనే రాజధాని రైతులు వైఎస్ జగన్‌ను కలిస్తే మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలతో రాజధాని రైతు పరిరక్షణ కమిటీ వేశారన్నారు. రైతుల ఆహ్వానం మేరకు శనివారం పొలాలను పరిశీలించడానికి వెళ్లినా వారిపై టీడీపీ గూండాలు దాడులు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని, ప్రజల పక్షాన ప్రశ్నించడం నేరమా? అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా శాంతిభద్రతలు క్షీణించాయని, రాష్ట్ర హోం మంత్రిని ప్రశ్నిస్తే ఎస్సీ కార్డును బయటకు తీస్తున్నారని విమర్శించారు. ఇటీవల దళిత యువకుడు పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సాయికృష్ణ అనే యువకుడి లాకప్ డెత్ గురించి తాము మాట్లాడితే వాళ్లు మాత్రం మేకప్ గురించి మాట్లాడి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా తాడిపత్రిలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ శాంతియుత నిరసన తెలిపితే తమపై కేసులు పెట్టారని తెలియజేశారు. ఇటీవల జేసీ ప్రభాకర్‌రెడ్డి రెచ్చగొడుతూ తాడిపత్రిలోని పోలీస్‌స్టేషన్ వద్దే స్నానం చేస్తే కనీసం కేసు పెట్టలేదన్నారు. మా పార్టీ జిల్లా అధ్యక్షుడిని నీయమ్మ..నా కొడకల్లారా అంటున్నా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పోలీసులతో ఏదైనా చేయచ్చని అనుకోవద్దని, ఈ రోజు విర్రవీగితే భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనునిత్యం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మణికంఠ, నగర ఉపాధ్యక్షుడు వినీత్, రమేష్, ఉదయ్, నాయకులు హరి, అబ్బాస్, మైను, మసూద్, కోడూరు రాము, సుబ్బారావు, బోయ హర్ష, గుజ్జల శివయ్య, రోహిత్, విష్ణు, సాయికుమార్, సాకే కుమార్, హిమకర్ సాయి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండికా కారులో చెలరేగిన మంటలు

## యజమాని అప్రమత్తతతో తప్పిన ప్రాణాపాయం



**అనంతపురం రూరల్ , జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం నగర శివారులోని వడియంపేట సమీపంలో శనివారం రాత్రి ఇండికా కారు అగ్నికి ఆహుతైన ఘటన చోటు చేసుకుంది. మరమ్మతులు చేయించుకుని షోరూమ్ నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది. అయితే యజమాని అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రాణాపాయం తప్పింది.పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. పామిడికి చెందిన ముఖేష్ తన హుండాయ్ ఐ10 కారును అనంతపురంలోని ఓ షోరూంలో మరమ్మతులు చేయించి తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. వడియంపేట సమీపానికి చేరుకోగానే ఇంజిన్ భాగం నుంచి పొగ రావడాన్ని గమనించాడు. వెంటనే కారును రోడ్డుపక్కన ఆపి బయటకు దిగాడు. క్షణాల్లోనే మంటలు కారంతా వ్యాపించి వాహనం పూర్తిగా అగ్నికి ఆహుతైంది.సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే కారు పూర్తిగా కాలిపోవడంతో సుమారు రూ.10 లక్షలకు పైగా ఆర్థిక నష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు

**జూన్ 2830 వరకు జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం**

**1,630 బూత్‌లలో 3.52 లక్షల మంది చిన్నారులకు చుక్కలు  జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పిలుపు**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**
జిల్లాలో జూన్ 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పిలుపునిచ్చారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కలెక్టరేట్ కార్యాలయం వద్ద పల్స్ పోలియో అవగాహన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, జూన్ 28న జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,630 పోలియో బూత్‌లలో చిన్నారులకు చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఆ రోజు మిగిలిపోయిన చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. జిల్లాలో మొత్తం 3,52,164 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్నారని, వారందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు తమ సమీపంలోని పల్స్ పోలియో బూత్‌కు పిల్లలను తీసుకువచ్చి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

**భారీ అవగాహన ర్యాలీ**
కలెక్టరేట్ నుంచి ప్రభుత్వ మెడికల్ కళాశాల వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని పోలియో నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో: ఇంచార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం కోసం ర్యాలీ మానవహారం



**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్** ఈనెల 28న నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారిని మోనా పిలుపునిచ్చారు పల్స్ పోలియో విజయవంతం కోసం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ బస్టాండ్ లో విద్యార్థులచే మానవహారం నిర్వహించారు. చౌడేపల్లి మండలంలో ఐదు మార్గాలను ఏర్పాటు చేసి 50 పోలియో చుక్కల కేంద్రాల ద్వారా చిన్నారులకు చుక్కల మందులు వేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా జన సంచారం ఉన్న ప్రధాన ప్రాంతాలు బోయకొండ వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలలో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసిపిల్లలకు వైద్యం అందాలంటే టోకెన్ల కోసం పడి గాపులు కాయల్సిందే...

**గుంతకల్లు ప్రతినిధి ప్రజా రిపబ్లిక్ న్యూస్ జూన్ 27**







గుంతకల్ పట్టణంలోని హాస్పిటల్ తీరు ప్రజలకు చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని పసిపిల్లలకు ఆరోగ్యం సరిలేక వైద్యం కోసం వస్తే టోకెన్ కు తెల్లవారుజామునే నాలుగు గంటల నుండి క్యూ లైన్ లలో పిల్లల తల్లిదండ్రులు మరియు కుటుంబీకులు వేచి ఉండాల్సిన పరిస్థితి మన గుంతకల్ వీరేష్ కుమార్ హాస్పిటల్ లో నెలకొంది. తెల్లవారుజామున 4 గంటలకు క్యూలైన్లలో వేచి ఉంటే హాస్పిటల్ సిబ్బంది తీరుగ్గా ఉదయం ఏడు గంటలకు వచ్చి టోకెన్లు ఇవ్వడం జరుగుతుందని దాదాపు మూడు గంటల సమయం పిల్లల తల్లిదండ్రులు కుటుంబీకులు వేచి ఉండాల్సిన పరిస్థితి డాక్టర్ వీరేష్ కుమార్ హాస్పిటల్ లో మనకు కనబడుతుందని పిల్లల తల్లిదండ్రులు మరియు కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పట్టణం వారే కాకుండా ఇతర గ్రామాల నుండి ప్రాంతాల నుండి తల్లిదండ్రులు టోకెన్ల కోసం వచ్చి రాత్రి పూట కూడా వీధుల్లో బస్టాండ్లలో , రైల్వేస్టేషన్లలో పడుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని తెలిపారు అలాగే అత్యవసర పరిస్థితులలో ఎంతో దూరం నుండి వచ్చినటువంటి పిల్లల తల్లిదండ్రులు హాస్పిటల్ మూసి ఉంటే వెనక్కి తిరిగి పోవాల్సిందేనని, హాస్పిటల్ కు సంబంధించి ఏలాంటి సదుపాయం సెల్ఫోన్,ల్యాండ్ ఫోన్ ఇలాంటివి ఏమి లేవని ప్రజలు వాపోతున్నారు. హాస్పిటల్ లో చిన్న పిల్లల ఆరోగ్యం సరిగ్గా లేక వస్తే మితిమీరిన రక్త పరీక్షలు చేసి వారి యొక్క సొమ్మును కాజేస్తున్నారని రక్త పరీక్షలు చేస్తే వాటి యొక్క రసీదులు గాని మెడిసిన్స్ బిల్లులు కానీ ఏమివ్వరని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు.
అలాగే పిల్లల కుటుంబీకులు తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల తెలిసో తెలియక ఏదైనా మాట్లాడితే "డాక్టర్ నువ్వా నేనా " అన్నట్లుగా ప్రవర్తిస్తున్నాడని అలాగే పసి పిల్లల వైద్యం కోసం డాక్టర్ దగ్గరికి లోపలికి వెళితే ఎక్కువ సమయం కేటాయించడం వల్ల బయట ఉన్న అనారోగ్యం తో బాధ పడుతున్న పసి పిల్లలు వారి తల్లిదండ్రులు పడిగాపులు కాయాల్సిందేనని పట్టణ ప్రజలు వాపోతున్నారు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధారంగా ఏ వ్యాధికి ఎన్ని టెస్టులు చేయాలి అనే నిబంధనను తుంగలో తొక్కి ఇస్తాను రాజ్యాంగ టెస్టులు నిర్వహిస్తున్నారు పసి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డాక్టర్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డి ఎం హెచ్ ఓ కు ఎంతేనా ఉందని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు

# ఏపీఎండీసీ సంస్థను కాపాడుకుందాం

**బల్క్ టెండర్‌ను రద్దు చేయాలి, రాష్ట్ర అధ్యక్షులు నరసింగరావు డిమాండ్.**






**రైల్వే కోడూరు, జూన్ 27 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు నియోజకవర్గ సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం శనివారం రేకులకుంట వెంకటేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ కందారపు మురళి, జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జయచంద్ర, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిల్ నాయకులు కామ్రేడ్ సీహెచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు,
ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ నరసింగరావు మాట్లాడుతూ, రైల్వే కోడూరు నియోజకవర్గానికి వెన్నెముకైన ఏపీఎండీసీ మంగంపేట బేరైటీస్ గనులను, ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడం అత్యవసరమని అన్నారు. బల్క్ టెండర్ పేరుతో సి & డి గ్రేడ్ బేరైటీస్ ఖనిజాన్ని మార్కెట్ ధర కంటే తక్కువకు ప్రైవేట్ కంపెనీకి అప్పగించడం వల్ల ఏపీఎండీసీకి కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని విమర్శించారు.
ఒక టన్ను బేరైటీస్ తవ్వకానికి సుమారు రూ.2,350 ఖర్చవుతుండగా, కేవలం రూ.1,180కే విక్రయించడం వల్ల సంస్థకు నెలకు దాదాపు రూ.20 కోట్ల నష్టం వస్తోందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థను ఉద్దేశపూర్వకంగా నష్టాల్లోకి నెట్టి నిర్వీర్యం చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఏపీఎండీసీపై ఆధారపడి సుమారు 20 వేల కార్మిక కుటుంబాలు జీవిస్తున్నాయని, సంస్థ మూతపడితే వారి జీవనోపాధి ప్రమాదంలో పడుతుందని అన్నారు. నేరుగా విదేశాలకు బరైటీస్ రాయి, కాకుండా పౌడర్ మాత్రమే సరఫరా చేయాలన్నారు. సంస్థ అభివృద్ధికి, ఇల్లు భూములు ఇచ్చిన, పునరావాస బాధితుల సమస్యలు, ఔట్సోర్స్, కార్మికులు, రెగ్యులర్ చేయాలి. ప్రభుత్వం వెంటనే బల్క్ టెండర్‌ను రద్దు చేసి, గ్లోబల్ మార్కెట్ ధరలకు అనుగుణంగా ధర నిర్ణయించి సంస్థను రక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఏపీఎండీసీ పరిరక్షణ కోసం గ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టి పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేయాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, మాజీ న్యాయమూర్తులతో కూడిన నిజనిర్ధారణ కమిటీ త్వరలో మంగంపేటను సందర్శిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి, సమస్య పరిష్కారం కాకపోతే గనుల శాఖ మంత్రి, ముఖ్యమంత్రిని కూడా కలిసి న్యాయం కోరనున్నట్లు వెల్లడించారు.
సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ కందారపు మురళి మాట్లాడుతూ, మంగంపేట బేరైటీస్ గనులను కాపాడే పోరాటం బల్క్ టెండర్ రద్దయ్యే వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్ని ఒత్తిళ్లు, ప్రలోభాలు వచ్చినా ఉద్యమం ఆగదని, ఈ పోరాటంలో సీఐటీయూ ముందుండి నాయకత్వం వహిస్తుందని చెప్పారు. మంగంపేట మైనింగ్‌ను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జాన్ ప్రసాద్, కిరణ్, శ్రీలక్ష్మి, సుజాత, శిరీష, రాధా, రోజా, పద్మ, పెంచలయ్య, వసంత, గంగాదేవి, ఆనంద్, నరసింహ, గంగాధర్, ముత్యాల శ్రీను, రాజశేఖర్, రంగారెడ్డి, సోనీ, జ్యోతి,సుధామణి, పి.వీరమణ, ఏ రోజా, ప్రసన్న, నరసింహ, గోపాలు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్ అదుపుతప్పి బోల్తా ఒకరికి గాయాలు

**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**



స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడటంతో ఒకరు తీవ్ర గాయాల పాలైన సంఘటన శనివారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది చౌడేపల్లి పలమనేరు ప్రధాన రహదారిలో చౌడేపల్లి వైపు వస్తున్న టూవీలర్ చారాల ఉన్నత పాఠశాల వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సోమల మండలం వడ్డీపల్లికి చెందిన రామచంద్రయ్య (65) కు బలమైన గాయాలయ్యాయి గాయపడ్డ అతనిని చుట్టుపక్కల వారు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 108 సేవల ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు: కళ్యాణ్ భరత్ హెచ్చరిక

**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 27 రిపబ్లిక్ న్యూస్**



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జనసేన పార్టీ నుండి సస్పెండ్ అయిన కిరణ్ రాయల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కిరణ్ రాయల్‌కు ఘాటైన హెచ్చరికలు జారీ చేశారు. జగన్మోహన్ రెడ్డిపై తిరుపతి కిరణ్ రాయల్ నీచమైన వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని కళ్యాణ్ భరత్ ప్రశ్నించారు. కనీస నైతిక విలువలు లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, మీడియా ముఖంగా కిరణ్ రాయల్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తానే పెద్ద మొగాణ్ణి అని కిరణ్ రాయల్ విర్రవీగుతున్నాడు. కానీ మొగతనం అంటే ఐదేళ్ల పాలనలో రెండేళు కరోనా కష్టాలున్నా, మిగిలిన మూడేళ్లలో ప్రజలకు సంక్షేమం అంటే ఏంటో చూపించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిది అసలైన మొగతనం. పుంగనూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలది మొగతనం. ప్రజలకు మంచి చేయడాన్ని మొగతనం అంటారు కానీ, నోరుందని ఎవరి పడితే వారిపై అసభ్యకరంగా మాట్లాడటాన్ని మొగతనం అనరు" అని కళ్యాణ్ భరత్ స్పష్టం చేశారు. గతంలో కిరణ్ రాయల్ తన అసభ్యకర ప్రవర్తన వల్లే జనసేన పార్టీ నుండి సస్పెండ్ అయ్యారని, అయినా ఆయనకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. ఒకరోజు ప్రెస్ మీట్ పెట్టి ఇక్కడ వాతావరణాన్ని రెచ్చగొట్టి, మరుసటి రోజే హైదరాబాద్‌కు పారిపోవడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. కిరణ్ రాయల్ వల్ల బలిజ సామాజిక వర్గానికి కూడా చెడ్డపేరు వస్తోందని తిరుపతిలోని ఆ సామాజిక వర్గ నేతలే చెబుతున్నారని పేర్కొన్నారు. తిరుమలలో లడ్డూ ప్రసాదాలు అమ్ముకునే కిరణ్ రాయల్ చరిత్ర అందరికీ తెలుసని, జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత ఆయనకు ఏమాత్రం లేదని మండిపడ్డారు. ఇకనైనా కిరణ్ రాయల్ తన పద్ధతిని, ధోరణిని మార్చుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అలాగే 2029లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని కళ్యాణ్ భరత్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు ఎన్ భాస్కర్ ,వైకాపా నాయకులు వినోద్ ,బాషా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ







**రైల్వే కోడూరు జూన్ 27 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లి పంచాయతీ మంగంపేట గురుకుల పాఠశాలకు ఎదురుగా ఉన్న ప్రాంగణంలో సీఎం రానున్న సందర్భంగా సీఎం పర్యటనకు తయారు చేస్తున్న సభ ఏర్పాట్లను తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ . మరియు ఎస్పి సుబ్బరాయుడు శనివారం పరిశీలించారు జూలై నెల 2వ తేదీన జరగనున్న సీఎం సభ స్థలాన్ని అధికార యంత్రాంగం,కూడా చైర్మన్, రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్. ముక్కారూపానంద రెడ్డి జనసేన పార్టీ శాసనసభ్యులు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించడం జరిగినది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ హాజరయ్యారు అన్ని విధాల సీఎం పర్యటన సభ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా అణువణువున పరిశీలించారు. ఎక్కడ అధికారులు ప్రోటోకాల్ ప్రకారం సభ జరుగు ప్రదేశం. విఐపి లకు సంబంధించి ఏర్పాట్లను,మ్యాపులను విడతల వారీగా పరిశీలించారు ఎక్కడ ప్రజలకు, అతిథులకు, అధికారులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాల ఏర్పాటు పై ఆరా తీశారు అన్ని విధాల సభ స్థలం ఎంతో సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ముక్కా రూపానందరెడ్డిఅన్నారు, సభ ఏర్పాట్లలో రాజీ లేకుండా నాణ్యతతో పనులు జరుగుతుండడం సంతోషముగా ఉందని కమిషనర్ కృష్ణ తేజ, రూపానందరెడ్డిని ఆయన కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డిని అభినందించారు సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై నెల 2 వ తేదీ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబోయే గ్రామీణ అభివృద్ధి పథకం ప్రారంభోత్సవం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ లోని సత్యవేడు ఆ తర్వాత రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ముక్క వారి పల్లి గ్రామంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు అలాగే ఏపీ సీఎం చంద్రబాబు తో సహా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు మంత్రులు ఈ కార్యక్రమానికి వస్తున్నట్లు అధికారులు తెలిపారు అన్ని విధాల సభ ప్రాంగణం చాలా బాగుందని వారు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, ఓబులవారిపల్లి తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు, ఎండిఓ ఎంవిఎన్ రాజేంద్ర కోడూరు ఎండిఓ రామ్మోహన్ రెడ్డి, సచివాలయాల డిప్యూటీ ఎండిఓ కృష్ణ మండల రెవెన్యూ అధికారి మల్లికార్జున్ రెడ్డి, రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు, రైల్వేకోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు,ఎస్సై సుజన్ కుమార్,ఉపాధి హామీ ఏపీవోలు మృత్యుంజయ నాయుడు మల్లికార్జున్ రాజు, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీరాజ్ డి ఈ బాల నరసింహులు, ఏఈ ఆంజనేయ ప్రసాద్ కూటమి నాయకులు తాతంశెట్టి నాగేంద్ర సిగమాల మల్లికార్జున్ రెడ్డి బత్తిని వేణుగోపాల్ రెడ్డి ఎర్రబాబు శేఖర్ రెడ్డి ఎర్రబాబు తల్లిం వెంకటరమణారెడ్డి మధుసూదన్ రెడ్డి వెంకటేశ్వరరాజు ఇంటెలిజెన్స్ అధికారులు రంగనాథ్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు గునిపాటి రాయుడు,గునిపాటి వేణు, కల్లా చలపతి, యువ నాయకుడు కవులూరి గజేంద్ర నాయుడు, ఓబిలి శ్రీధర్ రెడ్డి,జీవిపురం మాజీ ఎంపీటీసీ ఫణీంద్ర వెంకటేష్ ఆచారి, వాసుదేవ రెడ్డి తదితరులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## నిబంధనల ప్రకారమే పన్నులు వసూలు చేయాలి




**మల్లాపూర్ జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్)**మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంను అనుసరించి గ్రామం లో ప్రకటనల పన్నును వసూలు చేయుటకు గాను గ్రామ పంచాయతీ పాలక వర్గం తీర్మాణం చేయటం అయినది. ఫ్లెక్సీలు, హోర్డింగ్లు, వాల్ పెయింటింగ్లు, బెలూన్లు, ఎస్ఈడీ డిస్ప్లేలు, షాప్ బోర్డులు మరియు వ్యక్తిగత,వ్యాపార,వాణిజ్య ప్రకటనల ప్రదర్శనకు ఈ పన్ను వర్తిస్తుంది. ఏజెన్సీలు, వ్యాపారులు, వ్యక్తులు యజమానులు, బహిరంగ ప్రదేశాల్లో ప్రకటనలు ప్రదర్శించడానికి ముందస్తు అనుమతి తీసుకోవాలని గ్రామ పంచాయతీ పరిధిలో ఇందుకు ప్రత్యేకంగా అనుమతి పొందాలని సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ సూచించారు. ప్రకటనల పరిమాణం, రకం ఆధారంగా చదరపు ఫీట్ల చొప్పున ఈ పన్ను లేదా ఫీజును వసూలు చేసి గ్రామ పంచాయతీ నిధి కి జమ చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే లేదా భద్రతకు భంగం వాటిల్లే విధంగా ప్రకటనలు ఉండరాదని, నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రకటన బోర్డులను తొలగించే అధికారం గ్రామ పంచాయతీ పాలకవర్గం కు ఉంటుందని సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వినీత, పాలకవర్గం సభ్యులు, కారోబార్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జొన్న గింజలు కొనుగోలు చేయాలి

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టర్ కు వినతిపత్రం

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ జొన్నల కొనుగోలు కేంద్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి,పండించిన ప్రతి జొన్న గింజను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ మాట్లాడుతూ

రామాయంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నాణ్యత (క్వాలిటీ) పేరుతో జొన్నలను తిరస్కరించడం, కొనుగోలు చేసిన జొన్నలకు కూడా అకారణంగా చెల్లింపుల్లో కోత విధించడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.

గత రెండు నెలలుగా కొనుగోలు కేంద్రంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ, సంబంధిత



అధికారులు సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకోలేదన్నారు. రామాయంపేటలో కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రంలో ఉన్న జొన్నలు తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. దీంతో ఇప్పటికే నాణ్యత పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు మరిన్ని సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు.

పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం మాట్లాడుతూ గతంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి, వరి సాగుకు బదులుగా పంట మార్పిడి చేసి జొన్న పంట సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారనీ, అధికారుల సూచనలను నమ్మి రైతులు జొన్న సాగు చేసినప్పటికీ, ఇప్పుడు ఆ పంటను కొనుగోలు చేసే విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం బాధాకరం అన్నారు.

ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి,నాణ్యత పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన జొన్నలకు ఎలాంటి అకారణ కోతలు లేకుండా పూర్తి చెల్లింపులు జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ప్రతి జొన్న గింజను కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని వారు కలెక్టర్ గారినీ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జె సంతోష్,రామాయంపేట ఏరియా కమిటీ సభ్యులు బాబు, పార్టీ సభ్యులు దుర్గ భవానీ పాల్గొన్నారు.

# డాకూర్ గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహణ

**అందోల్ ప్రతినిధి జూన్ 27( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం డాకూర్ గ్రామంలో ఈరోజు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ఘనంగా నిర్వహించబడింది.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆయిల్ పామ్ విస్తరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు ఈ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టబడింది. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించి, అధిక విస్తీర్ణంలో మొక్కల నాటకాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా డాకూర్ గ్రామానికి చెందిన రైతు డాకూరి వెంకటేష్ పొలంలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది. 2026-27 సంవత్సరానికి సంగారెడ్డి జిల్లాలో 3,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించగా, ఆ లక్ష్య సాధన దిశగా జిల్లాలోని వివిధ మండలాల్లో రైతులు






ఆయిల్ పామ్ మొక్కల నాటకం చేపడుతున్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేసే సౌకర్యం ఉన్నందున రైతులు ఈ పంట సాగు వైపు మరింతగా ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్ రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు ఉద్యాన అధికారి టి. సమత హెచ్ ఈ ఓ సంగయ్య స్వామీ, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ఏరియా మేనేజర్ శ్రీ ఈశ్వర్ రెడ్డి మరియు ఇతర కంపెనీ ప్రతినిధులు శివరామ్, హర్ష మరియు అదేవిధంగా అందోల్ మండలానికి చెందిన రైతులు కిరణ్, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపల్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

### డా.గణేశ్వర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



జిల్లాలో పల్స్ పోలియో ప్రోగ్రాం తేది: 28.06.2026( పోలియో) ఆదివారం ఉదయం 8 గంటలకు , మునిసిపల్ ఆఫీస్ లో కలెక్టర్ ప్రతిమాసింగ్ ప్రారంభోత్సవం చేస్తారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని , సిబ్బందికి ట్రైనింగ్స్ కూడా పూర్తి చేశామని, ఈ కార్యక్రమం కోసం పిల్లల నిపుణులైన వైద్యుల సేవలను కూడా తీసుకుంటున్నామని , ప్రజలు తమ 5 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని , ఈరోజు వేయించని వారు 29,30 తేదీలలో తమ ఇంటి వద్దకు వచ్చే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయించాలని, ప్రయాణాలలో వున్నవారు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రం వద్ద పోలియో చుక్కలు వేయించాలని , ఇటుకబట్టీలు, వ్యవసాయపనులు , ఇతర పని ప్రదేశాలలో వున్న పిల్లలకోసం కూడా ప్రత్యేక ఎర్పాట్లు చేశామని , ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డా.గణేశ్వర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు. పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు , పత్రికా ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతున్నామని, తప్పక రావలసిందిగా కోరుతున్నామని డా.గణేశ్వర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 27 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** జోగిపేట పట్టణంలోని అన్ని పోలింగ్ బూతుల వారీగా ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం జరుగుతుంది ఈరోజు 206 మరియు 207 పోలింగ్ బూత్ ఏరియాలో బి ఎల్ ఓ లతో కలసి పాల్గొన్న దీ=ూ పార్టీ బి.ఎల్.ఎ లు చాపల వెంకటేశం, మహ్మద్ రఫీక్ మరియు ఖలీల్ పాల్గొన్నారు బి ఎల్ ఓ ల ద్వారా ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందచేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి సమర్థవంతంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా అవసరమైన



వివరాలను సేకరించాలని తెలిపారు. ప్రజలు బీఎల్ఓల ద్వారా అందించే ఎన్యుమరేషన్ ఫారమ్ ను సక్రమంగా నింపి సమర్పించాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆల్మయిపేట గ్రామంలో ఘనంగా మొహరం వేడుకలు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 27( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



అందోల్ మండలం అల్మాయిపేట్ గ్రామంలో ఘనంగా మొహరం పండగను కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం జరిగింది మొహరం ఇస్లామిక్( హిజ్రీ ) క్యాలెండర్ లో మొదటి నెల ఇది ముస్లింలకు పవిత్రమైన నెలలో ఒకటి మరియు ఇస్లామిక్ నూతన సంవత్సరానికి ప్రారంభం మొహరం మొహరం నెలలో పదోవ రోజును అషుర అంటారు ఇస్లాం ధర్మాన్ని పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన వీరులకు ప్రతీక మొహరం తెలుగు రాష్ట్రాల్లో పీర్ల పండుగ అంటూ మత సామరస్యానికి ప్రత్యేక మోహరం ఈ పవిత్రమైన రోజున ఇస్లాం సోదర సోదరీమణులకు ఆ అల్లాహ్ దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తారు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మొహరం శుభాకాంక్షలు తెలియపరచిన గ్రామ సర్పంచ్ దుర్గాప్రసాద్ ఆయనతోపాటు గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు ఎండి గౌస్ బాబా పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు స్టే ఉన్నా ల్యాండ్ కన్వర్షన్ చేశారా?

## కర్నూలు ఆర్డీఓ పై తీవ్ర ఆరోపణలు

### ఆర్ఓఆర్ అప్పీలు, భూ కన్వర్షన్‌లు, రెవెన్యూ ఉత్తర్వుల్లో అక్రమాలు జరిగాయని బాధితుల ఆరోపణలు

### స్వతంత్ర విచారణకు డిమాండ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)**

కర్నూలు రెవెన్యూ డివిజన్‌లో భూ వ్యవహారాల నిర్వహణపై ఆర్డీఓ కె. సందీప్ కుమార్‌పై పలువురు బాధితులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ ఓ ఆర్ అప్పీలు, భూ కన్వర్షన్‌లు, భూసేకరణ ఫైళ్లు, రెవెన్యూ ఉత్తర్వుల్లో నిబంధనలు పాటించలేదని వారు ఆరోపిస్తున్నారు. గార్గేయపురం గ్రామం సర్వే నెం.619/3 (ఎల్.పి.నెం..711)కు సంబంధించిన ఆర్ఓఆర్ అప్పీల్ కేసులో మండల తహసీల్దార్ సమర్పించిన నివేదికలో పట్టాదార్ పాస్‌బుక్, రెవెన్యూ ఎంట్రీలపై ఫోర్జరీ అంశాలు ప్రస్తావించినప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా ఉత్తర్వులు జారీ చేశారని బాధితులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారాన్ని జాయింట్ కలెక్టర్ ఎదుట అప్పీల్ చేసినట్లు సమాచారం.




అలాగే పసుపుల గ్రామం సర్వే నెం.332/ఏ1 బి1 0.93 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, అనంతరం ల్యాండ్ కన్వర్షన్‌కు అనుమతి మంజూరు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. దీనిపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని లీగల్ నోటీసు కూడా ఇచ్చినట్లు సమాచారం. ఇంకా, ప్రైవేట్ వ్యక్తులకు అధికారిక విధులు అప్పగించడం, ఆర్ఓఆర్ అప్పీలను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం, అధికార దుర్వినియోగం, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం, ఉద్యోగులపై ఒత్తిడి తీసుకురావడం వంటి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

ఈ ఆరోపణల నేపథ్యంలో గత కొంతకాలంగా జారీ చేసిన ఆర్ఓఆర్ ఉత్తర్వులు, ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు, భూసేకరణ ఫైళ్లు, డిప్యుటేషన్ ఆదేశాలపై జిల్లా కలెక్టర్, సిసిఎల్ఏ, విజిలెన్స్ తదితర సంబంధిత సంస్థలతో స్వతంత్ర విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

**గమనిక:** ఈ కథనంలో పేర్కొన్న అంశాలు బాధితులు చేసిన ఆరోపణలు మాత్రమే. వీటిపై సంబంధిత అధికారుల అధికారిక స్పందన లేదా దర్యాప్తు ఫలితాలు వెలువడాల్సి ఉంది.

# విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ



**కౌడిపల్లి ప్రతినిధి జూన్ 27 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

కౌడిపల్లి మండలం బుజరంపేట్ గ్రామంలో

పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ భుజరంపేట పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పిఎం శ్రీ పథకంలో స్పోర్ట్స్ డ్రెస్ అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గన్య గారు పాఠశాల ఏ ఏ పి సి చైర్మన్ అఖిల గారు గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్ గారు గ్రామ ఉపసర్పంచ్ గోపాల్ గారు గ్రామపంచాయతీ కార్యదర్శి రత్నం గారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు నరేష్, వేణుగోపాల్, ప్రసాద్ రావు గారు పాల్గొనడం జరిగింది

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల బ్యూరో, జూన్27( రిపబ్లిక్ న్యూస్):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల వద్ద ఏర్పాటు చేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపట్టే రక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాలు, 24/7 సర్వేలెన్స్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని వారు సమగ్రంగా సమీక్షించారు. అదే విధంగా గోదాము పరిసరాలను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. ఈవీఎంల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. భద్రతా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగించాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాధ్, తాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డీటీ మనోహర్ కలెక్టర్ వెంట వున్నారు. అలాగే రాజకీయ పార్టీల తరపున ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి సయ్యద్ రియాజ్ భాష, టిడిపి పార్టీ ప్రతినిధి శివరామిరెడ్డి, వైయస్సార్‌సీపి పార్టీ ప్రతినిధి సాయిరాం రెడ్డి, బిజెపి పార్టీ ప్రతినిధి కె.చంద్రశేఖర్, బిజెపి పార్టీ ప్రతినిధి నరసింహ, జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ప్రదీప్ కుమార్ హాజరై పర్యవేక్షణలో పాల్గొన్నారు.

# యూరియా, డీఏపీ ఎరువులతో లింక్ ప్రొడక్టులు విక్రయించరాదు

## జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్



**నంద్యాల బ్యూరో, జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాల్‌లో ఈరోజు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎరువుల తయారీ సంస్థల అధికారులు, హ్యాండ్లింగ్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎరువుల కంపెనీలు యూరియా మరియు డీఏపీ ఎరువులతో ఎటువంటి లింక్ ప్రొడక్టులను జతచేసి విక్రయించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే రేక్ పాయింట్ నుంచి ఎరువుల డీలర్లకు సరఫరా చేసే సమయంలో తప్పనిసరిగా జీపీఎస్ ట్రాకింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు..అదేవిధంగా, డీలర్లు గరిష్ట చిల్లర ధర (ఎంఆర్పీ)కు మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన మేరకు పారదర్శకంగా, సమర్థవంతంగా ఎరువుల సరఫరా జరగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, డీలర్లు ఎరువులను అవసరమైన ప్రాంతాలకు మాత్రమే సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ ఫర్టిలైజర్ కంపెనీల సేల్స్ అధికారులు, హ్యాండ్లింగ్ ఆపరేటర్లు, నంద్యాల వ్యవసాయ అధికారి ప్రసాదరావు, మార్కెఫెడ్ అధికారి హరినాథ్ రెడ్డి ,సాంకేతిక వ్యవసాయ అధికారి కళ్యాణ్ కుమార్, ఏఈఓ కవిత తదితరులు పాల్గొన్నారు.




# రూ.1.84 కోట్ల నికర లాభం సాధించిన కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు

**2026-27లో రూ.5,000 కోట్ల వ్యాపార లక్ష్యం -రూ.700 కోట్ల కొత్త రుణాల పంపిణీకి కార్యాచరణ**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 27)** కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.84 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జి కమిటీ ఛైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. నంద్యాల రోడ్డులోని కె. ఫార్చ్యూన్‌లో జరిగిన బ్యాంకు మహాజన సభ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నివేదికను ముఖ్య కార్యనిర్వహణాధికారి పి. రామాంజనేయులు ప్రవేశపెట్టగా, సభ సభ్యులు ఆమోదించారు.

ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు వ్యాపారాన్ని విస్తరించి, రైతులకు పారదర్శకంగా రుణాలు అందించాలని సూచించారు. గోల్డ్ లోన్లు, ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద సోలార్ యూనిట్లకు రుణాలు, ఎరువుల విక్రయాలు, ఇతర నాన్-క్రెడిట్ కార్యకలాపాలను విస్తరించి సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరారు. 2026-27 సంవత్సరానికి బ్యాంకు వ్యాపారాన్ని రూ.4,200 కోట్ల నుంచి రూ.5,000 కోట్లకు పెంచాలని, రూ.700 కోట్ల కొత్త రుణాలు మంజూరు చేయాలని, రూ.300 కోట్ల డిపాజిట్లు సమీకరించాలని లక్ష్యాలు నిర్దేశించినట్లు తెలిపారు. బ్యాంకు శాఖలు, సహకార సంఘాల్లో పేరుకుపోయిన బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

వరంగల్ జిల్లా తొర్రూరు సహకార సంఘం అమలు చేస్తున్న అభివృద్ధి నమూనాను ఆదర్శంగా తీసుకుని ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సహకార సంఘాలను కూడా లాభాల బాటలో నడిపించాలని అధికారులకు సూచించారు. ఇటీవల బ్యాంకు అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు తొర్రూరు సంఘాన్ని సందర్శించి అక్కడి విధానాలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంకులో ఖాళీగా ఉన్న రెండు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పోస్టులు, నాలుగు చీఫ్ మేనేజర్ పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేస్తూ సంబంధిత అధికారులకు ఛైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి ప్రమోషన్ ఉత్తర్వులు అందజేశారు.

మహాజన సభలో తొర్రూరు సహకార సంఘం అధ్యక్షుడు కాకిరాల హరిప్రసాద్ రావు, డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వర యాదవ్, ముఖ్య కార్యనిర్వహణాధికారి పి. రామాంజనేయులు, కర్నూలు, నంద్యాల జిల్లా సహకార అధికారులు, అప్కాబ్ ప్రతినిధులు, సహకార సంఘాల ఛైర్మన్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

## డిఆర్‌డిఏ పిడి శ్రీధర్ రెడ్డి




**నంద్యాల బ్యూరో, జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్):** మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడి వ్యాపారవేత్తలుగా ఎదగాలని డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆర్ఎస్ ఈటిఐ నంద్యాల నందు నిర్వహించిన 'వ్యాపార అభివృద్ధి శిక్షణా కార్యక్రమం' ముగింపు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్డిఎ పిడి శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వం కల్పిస్తున్న ముద్ర , పీఎంఈజిపి, పి ఎం ఎఫ్ ఎం ఈఈవంటి పథకాల ద్వారా మహిళలు సూక్ష్మ, చిన్న పరిశ్రమలు స్థాపించుకోవాలన్నారు. తద్వారా కుటుంబానికి ఆసరాగా నిలవడమే కాకుండా, మరో పది మందికి ఉపాధి కల్పించి నిరుద్యోగ సమస్య నివారణకు తోడ్పడాలి" అని సూచించారు. బ్యాంక్ రుణాలను సక్రమంగా వినియోగించుకొని వ్యాపారంలో నిలదొక్కుకోవాలని తిరిగి రుణాలు చెల్లించి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ ఈటిఐ డైరెక్టర్ అరుణ కుమారి, శిక్షణా సమన్వయకర్తలు శివ నారాయణ, రమేష్, సంస్థ సిబ్బంది మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్ఏ గడువులోగా అర్జీలు పరిష్కారం కావాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, జూన్ 27( రిపబ్లిక్ న్యూస్):** ప్రజా అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పిజిఆర్ఎస్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యలను నాణ్యతగా పరిష్కరించేందుకు పిజిఆర్ఎస్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, పిజిఆర్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి పర్యవేక్షణ చేయడం జరుగుతోందని అందుకు ప్రజా అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా సంబంధిత అధికారితో మాట్లాడి నాణ్యతతో ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పిజిఆర్ఎస్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకూ 66,536 ప్రజా అర్జీలు స్వీకరించడం జరిగిందని, వాటిలో 61,710 దరఖాస్తులు నాణ్యతతో పరిష్కరించాం అన్నారు. అందులో రీఓపెన్ అయిన వాటిపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి ఉంచి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెన్ వెళ్లిన సంబంధిత అధికారులను కలెక్టర్ నేరుగా ఫోన్ చేసి అందుకు గల కారణాలు అడిగి తెలుసుకొని త్వరితగతిన సదురు అర్జీలను పరిష్కరించాలన్నారు. అంతకుముందు పిజిఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కార స్థాయి, నాణ్యత, ఆడిట్, ప్రీ ఆడిట్ అర్జీదారుల సంతృప్తి స్థాయి పట్ల పూర్తి స్థాయిలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

# పదో తరగతి ఫలితాల మెరుగుదలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

**ఉత్తమ ఫలితాలను సాధించిన పాఠశాలల విజయాలను ఆదర్శంగా తీసుకోవాలి**

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, జూన్ 27 (రిపబ్లిక్ న్యూస్):** రానున్న పదో తరగతి పరీక్షల్లో జిల్లాకు మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం జిల్లా మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలు, తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి ఫలితాల ఆధారంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలు, తక్కువ పురోగతి నమోదైన పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో 26 పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించగా, 46 పాఠశాలలు ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేదని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల విజయానికి దోహదపడిన అంశాలను విశ్లేషించడంతో పాటు, తక్కువ ఉత్తీర్ణతకు దారితీసిన కారణాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆ విశ్లేషణ ఆధారంగా ప్రతి పాఠశాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన విద్యా సహాయం, మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించాలని సూచించారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేసి రానున్న విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయిలో మరింత మెరుగైన పదో తరగతి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

**జిల్లా, మండల పరిషత్ కార్యాలయాల్లో**

# 'సర్' హెల్ప్‌డెస్క్‌లు

## జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి

## ప్రజల సందేహాల నివృత్తికి ప్రత్యేక ఏర్పాట్లు



**అనంతపురం జడ్పీ, జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్):** ఎన్నికల కమిషన్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సర్' (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'సర్'కు సంబంధించి ప్రజల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాటిని వెంటనే నివృత్తి చేసి కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లు ఆనంద్, శ్యామ్ ప్రసాద్ ఆదేశించినట్లు చెప్పారు. ఈ మేరకు జిల్లా పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ప్రతి హెల్ప్‌డెస్క్‌లో ఒక డిప్యూటీ ఎంపీడీఓ, ఒక జూనియర్ అసిస్టెంట్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. 'సర్'కు సంబంధించిన సందేహాలు, సమాచారం కోసం ప్రజలు హెల్ప్‌డెస్క్‌ను ఫోన్ ద్వారా లేదా నేరుగా సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సీఈఓ విజయలక్ష్మి సూచించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

# 95.42 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి

**అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్**

**రెండు, మూడు చోట్ల ఓట్లు ఉంటే క్రిమినల్ కేసులు**

**జూలై 14లోగా ఫారాలు సమర్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**



**అనంతపురం కలెక్టరేట్, జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 95.42 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. జిల్లాలో మొత్తం 20,38,527 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 19,45,108 మందికి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసినట్లు వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం నాటికి 1,89,948 మంది నుంచి పూరించిన ఫారాలు తిరిగి స్వీకరించినట్లు చెప్పారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్ఓ ఏ. మలోలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు.

**వలసలు, ఉద్యోగాల కారణంగా ఓటర్లను గుర్తించడం కష్టం**
జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమై 12 రోజులు పూర్తయ్యాయని, ఇంటింటికీ వెళ్లి బీఎల్వోలు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయడంతో పాటు పూరించిన ఫారాలను తిరిగి సేకరించి డిజిటలైజేషన్ చేస్తున్నారని తెలిపారు. ఫారాల పంపిణీలో జిల్లా సగటు 95 శాతం దాటినా, కొన్ని పోలింగ్ స్టేషన్లలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. 2040 శాతం నమోదున్న 9 పోలింగ్ స్టేషన్లు, 4060 శాతం నమోదున్న 13, 6080 శాతం నమోదున్న 59, 8090 శాతం నమోదున్న 268 పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో వలసలు, ఉద్యోగాల కారణంగా ఓటర్లను గుర్తించడం కష్టంగా మారుతోందని కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది, ఏపీఎంలు, సీసీలు, యానిమేటర్లు, వీఓఏలు ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకున్నారా, పూర్తి చేసి తిరిగి ఇచ్చారా అనే అంశాలను పరిశీలిస్తారని చెప్పారు. ముఖ్యంగా అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓటరు వద్ద ఫారం అందుబాటులో లేకపోతే సంబంధిత బీఎల్వో వివరాలను అందించి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం ముగిసిన తర్వాత అంగన్వాడీ, ఆశా వర్కర్ల సేవలను కూడా ఎస్ఐఆర్ కార్యక్రమంలో వినియోగిస్తామని చెప్పారు.

**ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ బాధ్యత బీఎల్వోలదే**
ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు జూలై 14 వరకు గడువు ఉన్నప్పటికీ, చివరి నిమిషంలో సర్వర్లపై ఒత్తిడి లేకుండా మూడు, నాలుగు రోజుల్లోనే పూర్తి చేసి ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఫారాల్లో నిజమైన వివరాలనే నమోదు చేయాలని, ఒకే వ్యక్తి రెండు లేదా మూడు చోట్ల ఓట్లు పొందేలా తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి ఫారాలు సమర్పిస్తే అది ఎన్నికల నిబంధనల ఉల్లంఘనగా పరిగణించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ బాధ్యత పూర్తిగా బీఎల్వోలదేనని, రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలు రోజుకు 50 ఫారాల వరకు సేకరించి బీఎల్వోలకు మాత్రమే అప్పగించవచ్చని స్పష్టం చేశారు. అన్ని శాఖల కార్యాలయాల్లో హెల్ప్డెస్క్లు ఏర్పాటు చేసి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.
అంతకుముందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బీఎల్ఏలను మరింతగా నియమించి బీఎల్వోలకు సహకరించాలని కోరారు. కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బ్రాహ్మణపల్లి టిడిపి కార్యకర్త రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన పాణ్యం ఎమ్మెల్యే



**ఓర్వకలు ప్రతినిధి, జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రామాంజనేయులు కుమారుడు మురళి (25) బైకు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్దకు చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతదేహానికి నివాళులర్పించారు. పాణ్యంఎమ్మెల్యే తో పాటు మండల కన్వీనర్ నాగిరెడ్డి టిడిపి కార్యకర్తలు పరామర్శించారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి





**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం : లొద్దిపల్లె గ్రామంలో గ్రామ నాయకుల ఆహ్వానం మేరకు వైఎస్సార్సీపీ కార్యకర్త దేవకుమార్ కుమారుడు పవన్ కుమార్ పల్లవి వారి వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రామభూపాల్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నన్నూరు గ్రామానికి చెందిన నాగ ఎర్రమల గారి కుమార్తె అనూష కేశవ సాయి వారి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అలియాస్ నానాజీపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులకు వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ఫిర్యాదు**







**కల్లూరు ప్రతినిధి, జూన్ 27(రిపబ్లిక్ న్యూస్)**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఉద్దేశించి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అలియాస్ నానాజీ చేసిన అసభ్య, అవమానకర, విద్వేషపూరిత వ్యాఖ్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్పైకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 21.06.2026 తేదిన నిర్వహించిన ప్రెస్మీట్లో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని, అనంతరం ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రజల మధ్య శత్రుత్వం, ఉద్రిక్తతలు సృష్టించి రాష్ట్ర శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొంటూ, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), 2023 నిబంధనల ప్రకారం ఎమ్మెల్యే నానాజీతో పాటు ఆ వీడియోలు, పోస్టులను ప్రచారం చేసిన వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేసిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ కాటసాని రామభూపాల్ రెడ్డి
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ పదవులలో వివిధ హోదాలలో ఉన్నవారు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రతిరోజు కొనసాగుతున్న 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం

**రోడ్డు ప్రమాదాల నివారణ,ప్రజల భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు**



**నంద్యాల క్రైం, జూన్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించుటకు ప్రతిరోజు జిల్లాలోని ప్రధాన రహదారులలో స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించడంతో పాటు వాహనాలు తనిఖీ చేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో ప్రైవేట్ వాహనాలు,ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే వాహనాలలో ప్రజల భద్రతను దృషిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు, సరైన భద్రతా చర్యలు,జాగ్రత్తలు పాటించాలని బస్సులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. నంద్యాల జిల్లా పోలీసులు శనివారం అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు జిల్లా రాత్రిపూట తిరిగే వాహనాలను ఆపి "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కడప, నంద్యాల హైవేలో, కర్నూలు, విజయవాడ వెళ్ళే హైవేలో నంద్యాల నుండి కర్నూలు ఎన్.హెచ్ 44 హైవే, కర్నూలు నుండి బెంగుళూరు వైపు వెళ్ళే వాహనాలు, జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలను ఆపి "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. అంతేకాక వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా, పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా పోలీసులు తెలియజేశారు.



# రీసెర్చ్ పేపర్ల ఉపసంహరణ

**: ప్రపంచంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానం**



**జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్)**
అంతర్జాతీయ పరిశోధన రంగంలో అగ్రగామిగా ఎదగాలని ఆకాంక్షిస్తున్న భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. పరిశోధన పత్రాల ఉపసంహరణ (రిట్రాక్షన్)లో అంతర్జాతీయ స్థాయిలో మన దేశం రెండో స్థానంలో నిలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 2025 సంవత్సరానికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో పరిశోధన పత్రాలను వెనక్కి తీసుకున్న తొలి పది విశ్వవిద్యాలయాల జాబితాలో ఏకంగా ఆరు భారతీయ వర్సిటీలు ఉండటం గమనార్హం. ఈ వివరాలను 'రిట్రాక్షన్ వాచ్' డేటాబేస్ వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, 2025లో చైనా 1,701 పరిశోధన పత్రాల ఉపసంహరణతో ప్రథమ స్థానంలో ఉండగా, భారత్ 887 రిట్రాక్షన్లతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనల్లో మన దేశం వాటా కేవలం 5 శాతమే అయినప్పటికీ, ఉపసంహరణల్లో మాత్రం 21 శాతం వాటాను కలిగి ఉండటం పరిశోధనల నాణ్యతా ప్రమాణాలపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ జాబితాలో చెన్నైలోని అన్నా యూనివర్సిటీ 161 రిట్రాక్షన్లతో అంతర్జాతీయంగా మొదటి స్థానంలో నిలిచింది. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం టెక్నికల్ యూనివర్సిటీ (160), సవీత ఇన్‌స్టిట్యూట్ (159) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ 104 రిట్రాక్షన్లతో ఐదో స్థానంలో నిలవగా, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ 98 ఉపసంహరణలతో ఆరో స్థానంలో నిలిచింది. నాణ్యత ప్రమాణాలను విస్మరించి పరిశోధన పత్రాలను ప్రచురించడమే ఈ దుస్థితికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. పరిశోధనలో లోపాలు, అవాస్తవిక ఫలితాలు, కృత్రిమ మేధ (ఏఐ) వాడకం వంటి కారణాల వల్ల పలు జర్నళ్లు ఈ పత్రాలను తిరస్కరించాయి. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం, 2025 నుంచి నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో రిట్రాక్షన్లకు పెనాల్టీలు విధించడం వంటి కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది.

# ఆంథ్రోపిక్ ఏఐ మోడల్‌పై పాక్షికంగా ఆంక్షల ఎత్తివేత

**జూన్ 27,(రిపబ్లిక్ న్యూస్)**
అగ్రశ్రేణి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఆంథ్రోపిక్‌కు అమెరికా ప్రభుత్వం నుంచి పాక్షిక ఊరట లభించింది. జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా ఇటీవలే నిషేధించిన శక్తివంతమైన 'క్లాడ్ మైథోస్ 5' ఏఐ మోడల్‌ను పరిమితంగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎంపిక చేసిన కొన్ని విశ్వసనీయ అమెరికన్ సంస్థలకు మాత్రమే ఈ యాక్సెస్‌ను పునరుద్ధరిస్తున్నట్లు స్పష్టం చేసింది. సరైన భద్రతా ప్రమాణాలను అమలు చేస్తున్న నేపథ్యంలో, విశ్వసనీయ భాగస్వాములకు క్లాడ్ మైథోస్ 5 మోడల్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అనుమతిస్తున్నట్లు వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ శుక్రవారం రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామంపై ఆంథ్రోపిక్ స్పందిస్తూ, సైబర్ డిఫెండర్లు, కీలక మౌలిక సదుపాయాల కల్పన సంస్థలకు వీలైనంత త్వరగా యాక్సెస్ కల్పిస్తామని వెల్లడించింది. ఈ నెల 12న మైథోస్ 5, ఫేబుల్ 5 అనే రెండు మోడళ్లపై అమెరికా ప్రభుత్వం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ ఏఐ మోడళ్లలోని భద్రతా లోపాలను ఆసరాగా చేసుకుని హ్యాకర్లు లేదా ఇతర దురుద్దేశపూరిత శక్తులు సైబర్ దాడులకు పాల్పడే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. మైథోస్ 5 ప్రధానంగా సైబర్ సెక్యూరిటీ, పరిశోధనల కోసం ఉద్దేశించినది కాగా, ఫేబుల్ 5ను సాధారణ వినియోగదారుల కోసం అదనపు భద్రతా ఫీచర్లతో రూపొందించారు. గత కొద్ది రోజులుగా ఆంథ్రోపిక్ ప్రతినిధులు, వాణిజ్య శాఖ మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ తాజా నిర్ణయం వెలువడింది. సుమారు 100 అమెరికన్ కంపెనీలు, ఫెడరల్ ఏజెన్సీలకు ఈ పరిమిత అనుమతి లభించింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ట్రంప్ పరిపాలనలో అధునాతన 'ఏఐ' మోడళ్లపై ప్రభుత్వ పర్యవేక్షణ పెరుగుతోందనడానికి ఇది నిదర్శనం. ఓపెన్‌ఏఐ వంటి ఇతర సంస్థలు కూడా ప్రభుత్వ పర్యవేక్షణలోనే తమ కొత్త మోడళ్లను పరిమితంగా విడుదల చేస్తున్నాయి. ప్రస్తుతం మరో మోడల్ అయిన ఫేబుల్ 5పై నిషేధం కొనసాగుతుండగా, దానిపై కూడా చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే సానుకూల ఫలితం వస్తుందని ఆంథ్రోపిక్ ఆశాభావం వ్యక్తం చేసింది.